ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

Public Relations Dept. Telephone : 4343

సంపుటి 8 :: సంచిక 183 | విజయవాడ, జనవరి 3, 1968 బుధవారం | 6 పేజీలు 12 పైసలు

స్త్రీలకు కావలసిన అన్నిరకముల చీరెలకు
సేరిపాండిన వస్త్రాలయం
మోక్షగుండి రామమోహనరావు
విజయవాడ.1. ఫోన్ నెం 6322

శివాకమ్మనియతకార్పొరేషన్
వైష్ణవ్ రోడ్డు, గుంటూరు
'డీలర్లు'
ఉమ్మడి బీరువాలు, ఇనుప పెట్టెలు
హాస్పిటల్ ఫర్నిచరు
ఆఫీసు ఫర్నిచరు
ఫ్యాన్ పరుపులు
ఫ్యాన్సులు
ఫోన్ 856 (ఆఫీసు) 1326 (రెసి) GEMINI

ANDHRA PRADESH NEWSPAPER STALL
Abid Road, Hyderabad - A. P.
120666

షేక్ అబ్దుల్లాపై మిగిలిన నిర్బంధాల తొలగింపు

దేశ శ్రేయస్సుకోసం కృషి చేయాలని ముస్లింలకు కశ్మీర్ నాయకుని విజ్ఞప్తి

లోకంతీరు

"రేడియో కాస గట్టిగా పెటకూడదా, గురూ? నే కూడా వింటాను!"

"బలేవాడివే. ఇవి హిందీ పాటలు. అసలే గొడవలుగా వున్నాయి వూళ్లో!"

రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌తో సంభాషణలు

న్యూఢిల్లీ జనవరి 2—

షేక్ అబ్దుల్లాపై భారత ప్రభుత్వం విధించిన నిర్బంధాలన్నింటినీ నేడు తొలగించారు.

నిర్బంధంనుంచి విడుదల అయిన అనంతరం ఈద్ ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ అబ్దుల్లా దేశ శ్రేయస్సుకోసం ముస్లింలంతా కృషి చేయాలని, ఇండియాను తమ దేశంగా భావించుకోవాలని కోరారు

ఈ మేరకు అధికార ఉత్తరువు నేటి ఉదయం 9.00 గంటలకు షేక్ అబ్దుల్లాకు అందజేశారు.

షేక్ అబ్దుల్లా విడుదలైన వెంటనే రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్‌తో దాదాపు 80 నిముషాలపాటు చర్చించారు.

అనంతరం షేక్ అబ్దుల్లా ఈద్ పండుగ సందర్భంలో జమ్మూ మసీదులో జరుగుతున్న ప్రార్థనలకు హాజరైనారు.

అనంతరమిచ్చిన షేక్ అబ్దుల్లా సుదీర్ఘ వెళ్ళబోవను నని అయిన పత్రికాహితవర్గాలకు తెలియజేశారు.

షేక్ అబ్దుల్లా జనవరి నాలుగవ తేదీన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తారు. అప్పుడు కాశ్మీరు, ఇతర సమస్యలపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తారు. తమ శ్రేయోభిలాషుల కార్యక్రమాని బాడా అనే సమావేశంలో షేక్ అబ్దుల్లా తెలుపనున్నారు.

షేక్ అబ్దుల్లా ప్రసంగం

నిర్బంధంనుంచి విడుదలైన కొద్దిసేపటి తరువాతనే షేక్ అబ్దుల్లా ఈద్ ప్రార్థనల సమావేశంలో ప్రసంగిస్తూ, భారత దేశమే తమ దేశమని, భారతదేశ అభివృద్ధికోసం దేశంలోని ముస్లింలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు

"మీ రక్కడే జీవించవలసి వున్నది ఇక్కడే మరణించాలి అని షేక్ అబ్దుల్లా అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సమైక్యత సాధించడానికి, ఉభయ దేశాలమధ్య సంపూర్ణ వివాదాలను పరిష్కరించడానికి కృషి చేయవలసిందిగా ముస్లింలకు అయన విజ్ఞప్తి చేశారు ఇండియా. పాకిస్తాన్‌లు పరస్పరంగా దగితే పాకిస్తాన్‌లో సగం కోటి మంది భారతీయులు ఇండియాలోని అనేక కోట్ల ముస్లిములు పెక్కు అవస్థలకులోను కావలసి వస్తుందని అయిన హెచ్చరించారు.

"తాను నిర్దేశించుకొన్న లక్ష్య సాధనకై యాదాతథి దిశతో కృషి చేస్తున్నామని, తాను సాధించవలసిన లక్ష్యం మదూరం, అత్యంత కష్టం అయినప్పటికి, ఈ కార్య నిర్వహణలో ఎటువు పాత్రకై అందరి అభిప్రాయాలు కోరుతున్నానని షేక్ అబ్దుల్లా అన్నారు.

శ్రీ అబ్దుల్లా తమ ప్రసంగంలో స్థూలంగా మామూలు విషయాలను వివరించారు. తరువాత అంశాలన్నీ రద్దు చేయవలసిందిగా షేక్ అబ్దుల్లా స్వయంగా ప్రార్థనా సమావేశంలో పిలుపునిచ్చారు.

షేక్ అబ్దుల్లా ప్రసంగించగానే వెంటనే సమావేశంలో హర్షధ్వానాలు మిన్నుముట్టినవి. "అల్లా హో అక్బర్", "షేక్ అబ్దుల్లా జిందాబాద్" అని అందరు పెద్దగా నినాదాలు చేశారు.

ఈద్ ప్రార్థనల అనంతరం షేక్ అబ్దుల్లా కొద్దిసేపట్లో తమ నివాసగృహానికి వెళ్ళారు.

షేక్ అబ్దుల్లా సతీమణి అమ్మవారు ధరించి వింతో ఆనందంగాను, ఆనందంగాను కనిపించారు. తమ నివాస భవనం ముందున్న తోటలో పూల మొక్కలమధ్య వసంత వంగా మిత్రులతో ముచ్చటిస్తూ ఎదాట్లు చేశారు. ప్రధాని శ్రీమతి గాంధి ఢిల్లీకి ఎప్పుడు తిరిగి వస్తారని కూడా పత్రికలవారిని షేక్ అబ్దుల్లా అడిగారు.

పత్రికలవారితో అయన మరి కొన్ని మాటలు చెప్పుతూ మాట్లాడారు.

షేక్ అబ్దుల్లాను మూడవచ్చిన వారందరికి నేడు అబ్దుల్లా ఇంటిలో పప్పులు అరటి పండ్లు, పరిశుభ్ర ఎండ్లు పంచిపెట్టారు.

షేక్ అబ్దుల్లా నివాసం ఎదుటనే గసీ ఎన్నో తొలగించడం జరిగింది.

సెక్యూరిటీ పోలీసులు షేక్ అబ్దుల్లా వద్ద సెలవు తీసుకొని వెళ్ళిపోయారు. భవనానికి ముందు ఎర్పాటుచేయబడిన పోలీసుల గుడారం కూడా తీసివేయబడింది.

భవనం గేటువద్ద కెటిపోస్ ముందుండే సెక్యూరిటీ గార్డు వేసు కప్పి వుంచలేదు. అతని స్థానంలో కుమారి మృదులా వారాలాయి వున్నారు.

హత్య యత్నకు వెళ్ళయినవి, పట్టిన ఆరుగురిలో ఇద్దరు అనేక దేశాల ఎంబసీలకు సంబంధించిన వారుగా షేక్ అబ్దుల్లాను 1953 కి మే నెలలో అరెస్టు చేశారు. ఈ ప్రస్తుతం లో బైశ్రీ ప్రధాని చా ఎస్.లైన అట్టర్లీలో షేక్ అబ్దుల్లా కలుసుకొని చర్చలు జరిపిందాక తీవ్రంగా వాదోపవాదాలు చెలరేగడం జరిగింది.

చర్చ జరుగుతున్న కాలంలో రెండు వారాల పత్రికాలపాటు షేక్ అబ్దుల్లా ఢిల్లీలోనే కొద్దిరోజులు గడిచినవి.

గత నెలలో షేక్ అబ్దుల్లాపై ఎదింపబడిన ఆంక్షలను క్రమంగా సడలించడం జరిగింది. అయితే ఎరిమిలపేర్పడ్డ తమకు అవసరం లేదని షేక్ అబ్దుల్లా నిష్కర్షగా చెప్పడం జరిగింది.

దీపంబరి ఎనిమిదవ తేదీన షేక్ అబ్దుల్లాకు అందజేసిన లేఖలో, అయన ఢిల్లీ యూనియన్ ప్రాంతంలో స్వేచ్ఛగా తిరిగడానికి అవకాశం కల్పించారు, అయితే నత్రికలవారితో మాటాడడానికి వీలు లేదని అందులో షరతు విధించారు.

నేటి తీర్పుతో షేక్ అబ్దుల్లాపై విధించబడిన అన్ని ఆంక్షలను రద్దు చేశారు.

మొన్న నీఫాప్రాంతాన్ని సందర్శించినప్పుడు స్థానికులతో తేనీరు త్రాగుతున్న ప్రధాని ఇందిర

ప్రధాని ఇందిర లక్నో ఆగమనం

విమానాశ్రయంలో గవర్నర్ ప్రభృతుల స్వాగతం

లక్నో, జనవరి. 2— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆమెతోపాటు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా వున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఆమాని విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో రాయబరేలి వెళ్ళారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్, కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ కూడా ప్రధానితో పాటు రాయబరేలి వెళ్ళారు.

లక్నో విమానాశ్రయంలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి రాష్ట్ర గవర్నర్ డాక్టర్ బి. గోపాలరెడ్డి, ప్రధాన మంత్రి శ్రీ సి. బి. గుప్తా, కొంతమంది క్యాబినెట్ మంత్రులు స్వాగతం చెప్పారు.

ప్రధాని లక్నో రావడానికి 20 నిమిషాల ముందు విమానాశ్రయం సమీపం బాంబులు ఒకటిని అరెస్టుచేశారు. అతని చేతిలో బల్లెం వున్నది.

"బ్యాంకులను, జనరల్ ఇన్సూరెన్సును వెంటనే జాతీయం చేయాలి"

—పి. ఎస్. పి. మహాసభ విజ్ఞప్తి

పరిడ్‌నగర్ కాన్పూరు, జనవరి 2—

బ్యాంకులను, జనరల్ ఇన్సూరెన్సు, ఇతర భారీ పరిశ్రమ సంఘాలను వెంటనే జాతీయం చేయాలని ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ కోరింది.

వీటిని జాతీయం చేసిన పక్షంలో ఋణ సౌకర్యాన్ని అర్థికాభివృద్ధి దోహదంచేసే ప్రయివేటు రంగంలో సంస్థలకు వలు కూర్చవచు నని, గుజా త్యాన్ని అరికట్టవచ్చునని పి ఎస్. పి పేర్కొన్నది.

ఎకరాలకు కళ్ళపీట, తుడిచి, పెట్టుకుడి దాదులను సంతృప్తి పరిచడానికి మాత్రమే బ్యాంకులపై పభుత్వ ఆజమాయిషికి పంకల్పించడం జరిగిందని పి. ఎస్ పి. పేర్కొంది. దేశ ఆర్థిక పరిస్థితిపై చేసిన తీర్మానంలో ఈ విషయాన్ని పి ఎస్. పి. స్పష్టం చేసింది.

పారిశ్రామిక ప్రగతికి అవరోధంగా ఉన్న మేనేజింగ్ ఎజన్సీల పద్ధతిని రద్దు చేయాలని కూడా ఆ తీర్మానంలో పి ఎస్. పి. కోరినది లైసెన్సింగ్ విధానాలు తగు విధంగా మార్చడం చేసినందువల్ల గుజరాతీ పత్యం అభివృద్ధికి దోహదం తలిగిందని పేర్కొంది. పోషణం, ఆర్థిక అభివృద్ధి సాధనకు ప్రభుత్వ రంగం పట్ల ప్రజలు విశ్వాసంలో విశ్వాస్యతకలిగిన మార్పు అవసరమని పి. ఎస్. పి. పేర్కొంది.

శ్రీ గోరే ప్రకటన

శ్రీ గిరిజాప్రసాద్ కోయిరాలను, అతని సహచరులను వెంటనే విడుదలచేయాలని నేపాల్ రాజును తాము చేసిన విజ్ఞప్తిని, నేపాల్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకున్నట్లుగా వ్యాఖ్యానించడం, నేపాల్ అధికారులు తీవ్ర నిరసన తెలపడం మిక్కిలి శోచనీయమైన విషయమని పి. ఎస్ పి. చైర్మన్ శ్రీ ఎస్. ఎం. గోరే పేర్కొన్నారు.

"చౌజన్యకాండవల్ల ఏ సమస్య పరిష్కారం కాబోదు"

అస్తులను ధ్వంసంచేయడం ప్రజలకే నష్టదాయకమని శ్రీమతి ఇందిర హెచ్చరిక

రాయ్‌బరేలీలో ప్రధానికి ఘనస్వాగతం; అయిదుగురు ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకుల అరెస్టు

రాయబరేలి జనవరి 2—

ప్రభుత్వ ఆస్తి పాస్తులను ధ్వంసం చేయడం, సామాన్య ప్రజానీకానికి నష్టం కలిగించడమేనని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ హెచ్చరించారు.

విధ్వంసకాండ వల్ల భాషా సమస్య కాని మరే ఇతర సమస్య గాని పరిష్కారం కాబోదని ఆమె స్పష్టంచేశారు.

ఫిరోజ్‌గాంధి కళాశాలలో ఒక ఉత్సవ సంఘం అధ్యక్షులు విసి. దూబే అయన వంటి ప్రసంగిస్తూ విద్యార్థులలో అధిక శాతం అయిదుగురు విద్యార్థులు మాత్రం ఎంత్యాకులు మంచివారనీ, అద్దిమంది ఇంగ్లీషు వ్యతిరేక ప్రదర్శకులు అపారు. మా ఉద్దేశ్యం అల్లరికు, విధ్వంసకాండకు ఒడి ఫిరోజ్ గాంధి కళాశాలలో కార్యక్రమాన్ని ముగించుకొని ప్రధాని వెడుతుపరికి వచ్చిన సందర్శకులే ప్రదర్శనలు జరిపారు పోలీసులు వారిని కస్టడీకి తీసుకున్నారు.

ఇక్కడకు సమీప లోని పూర్వాయ విమానాశ్రయంలో ప్రధాని దిగినప్పుడు ఆమెకు దాదాపు అయిదు వేల మంది ప్రజలు స్వాగతం చెప్పారు.

విస్తృతంగా రక్షణ ఏర్పాట్లు

పరిశీలకుల ప్రకారం సుమారు అనగిలమంది ఇంగ్లీషు వ్యతిరేక ఆందోళనకారులు పాల్గొనిన దృష్ట్యా ఇరవైలో కట్టుదిట్టంగా రక్షణ ఏర్పాట్లు చేశారు.

రాయబరేలి జిల్లా భద్రతలను కాపాడడానికి కొంతమంది సీనియర్ అధికారులతో సహా మూడువేల మంది పోలీసులను నియమించారు.

రాయబరేలి మంచి వారణాసి, అలహాబాదీలకు ఇన్సు పర్వీసులను రద్దుచేశారు. రాయబరేలి వస్తున్న రైళ్ళకు, బస్సులకు పోలీసు కాపలా వుంచారు.

విమానాశ్రయం మంచి పట్టణానికి గల కొమ్మిదిమైళ్ళ రోడ్డువొడ్డున ప్రజలు దారిపొడవునా ఇక్కడి ప్రధానికి స్వాగతం చెప్పారు.

కెప్టౌన్‌లో మరొక గుండె మార్పిడి శస్త్రచికిత్స

కేప్‌టౌన్, జనవరి 2— గ్రూట్ రీ ఆసుపత్రిలో వైద్యులు రెండవవారి గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరిపారు. మరణించిన ఒక ఆఫ్రికన్ గుండెను ఒక పంచత్సరాల వయస్సుగల శ్వేతజాతీయుడైన దంతవైద్యుని శరీరంలో అమర్చారు.

డాక్టర్ పిలిప్ బ్లాయిబర్గ్ అనే ఆఫ్రికన్ గుండెను అమర్చబోయారు 15 నిమిషాల తరువాత పెరికివేశారు

తూర్పుఆఫ్రికాలో రెళ్ళ ఢీ: 14 మంది దుర్మరణం

జోహన్నెస్‌బర్గ్, జనవరి 2— తూర్పు ట్రాన్స్‌వాల్‌లో నిన్న రెండు రైళ్ళు ఢీకొనడంతో 14 మంది మరణించినట్లు, ఒక శతాధికం గాయపడిన 25 మంది ఆస్పత్రిలోనున్నట్లు అధికారులు తెలిపారు.

"వ్యాపార వేత్తలలో అధిక సంఖ్యాకులు విదేశీయులు కాకుండా ఇండియన్ వ్యాపారులు కావాలని నే నేమీ కోరిందం లేదు.

హిందీ ప్రాంతాలలో హిందీ అభివృద్ధికి కూడా నే నేమీ అడ్డుపడటం లేదు" అని శ్రీ సి. రాజగోపాలాచారి స్వరాజ్య పార్టీ సంచికలో స్పష్టం చేశారు.

అన్ని ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందాలనే తాము అభిప్రాయపడుతున్నాము. అన్ని ప్రాంతాలవారికి న్యాయం జరగాలని, దేశం సమైక్యంగా వుండాలని కాంక్షిస్తున్నామని శ్రీ రాజగోపాలాచారి వివరించారు.

దేశంలో అధికార భాషలుగా రెండు భాషలు వుండడానికి వీలు లేదనీ, అధికంగా జరిగే పక్షంలో పరిపాలనా వ్యవహారాల విషయంలో దేశం రెండు ముక్కలుగా చీలిపోగలదని అయన హెచ్చరించారు. రక్షణాల రాజకీయంగా విడిపోవడానికి అవకాశం కలగగలదని అన్నారు.

దేశ అధికారభాషగా ఇంగ్లీషు గాని లేదా హిందీ గాని ఒక్కటి మాత్రమే వుండాలని. దేశ సమైక్యతను విస్మరించి వాటిల్లకుండా వుండాలంటే ఒకే అధికార భాష వుండడం అవసరమని అయిన స్పష్టం చేశారు.

వాణిజ్యం, ఆర్థిక వ్యవహారాలలో ఇండియా చీలిపోవడానికి అవకాశం లేదని ఈ రంగంలో హిందీ ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు.

"వ్యాపార వేత్తలలో అధిక సంఖ్యాకులు విదేశీయులే కాకుండా హిందీ, ప్రభుత్వ వ్యవహారాలకు, న్యాయ వ్యవహారాలకు, కార్యాలయ విద్యా ప్రయోజనాలకు హిందీ తగినదని కూడా అందరు అంగీకరిస్తారని, అయితే వాణిజ్య, వ్యాపార వ్యవహారాలకు హిందీ మిక్కిలి అనుకూలమైనదని రాజాజీ పేర్కొన్నారు.

మొత్తం దేశంలో అధికార వ్యవహారాలకు, కనీసం విద్యకు ఇంగ్లీషు పంథాను కొనసాగించవచ్చునే, టెలివిజన్ భాషగా వాడవచ్చునని రాజగోపాలాచారి వివరించారు.

హిందీ వినియోగానికి, తగిన ప్రయోజనాలకు హిందీని విస్తరించే క్రమంలో ముందు, అహిందీ హిందేయేతర ప్రాంతాలు ఎక్కువగా సహకరించగలవని అయిన పేర్కొన్నారు హిందీయేతర ప్రజలు, హిందీ ప్రజలు పరస్పరం కలహించుకుని, దేశ సమైక్యతకు భంగం కలిగించడానికి బదులుగా అధికులు రాజ్య ధోరణితో వ్యవహరించడం యుక్తమని రాజాజీ స్పష్టం చేశారు.

డి. ఎమ్. కె వ్యవహారాలు: రాజాజీ హెచ్చరిక

కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికారంలో వున్నప్పుడు కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు వాదులు పెక్కు అన్యాయాలు చేశారని, అటి పరిస్థితి పునరావృత్తం కాకుండా చూడవలసిందిగా ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో వున్న డి. ఎం. కె. పి రాజాజీ హెచ్చరించారు.

పరిపాలనా వ్యవహారాలలో డి ఎం కె. వారు అనవసరంగా జోక్యం చేసుకొంటున్నారని తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పిన ఆరోపణ విషయమై ప్రస్తావించి, పరిపాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం కాని లేదా పరిపాలనా వ్యవహారాలను కలెక్టర్లకు, మాజీ స్పెక్టర్లకు, పోలీసు అధికారులకు విడిచినట్లయితే, అట్టి పర్యవసానంగా కొన్ని సత్ఫలితాలు కలుగుతాయనటికి, అధికారంలో వున్నప్పుడు నాయకుడు లేకుండా నాశనం చేయగలరని రాజాజీ హెచ్చరించారు.

దేశంలో రంజాన్ ఉత్సవాలు సమాప్తి

జుమ్మా మసీదులో రాష్ట్రపతితో సహా రెండు లక్షల మంది ముస్లిమ్‌ల ప్రార్థనలు

న్యూఢిల్లీ. జనవరి 2—

గత మాసం రోజాలు నుంచి ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జరుపుకుంటున్న రంజాన్ పండుగ నేటి ఈద్-ఉల్-ఫితర్ ఉత్సవంతో సమాప్తమైంది

పవిత్రాత్మకమైన జామా మసీదులోను, మసీదు పరిసరాలలో, ఉదయం హైదరాబాదులో మసీదులలోగా ముస్లిములు గుమిగూడి ఉత్సవాలను జరుపుకున్నారు.

జామా మసీదులో ప్రార్థనలు జరిపిన రెండు లక్షలమంది తక్కువలో రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్, కేంద్ర మంత్రులు, ముస్లిం దేశాలకు చెందిన దౌత్య ప్రతినిధులు ఉన్నారు.

ప్రధాని సందేశం

ఈద్-ఉల్-ఫితర్ ఉత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని దేశంలో ముస్లిం "సోదరీ సోదరులకు" ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జాతీయ సమైక్యతకు పిలుపునిచ్చారు.

వైవిధ్యంతో కూడి భారత సమాజంలో ఒక మతం వారి ఎడబిగలు ఇతర మతాల వారికి కూడా ఎప్పుడు దీనలేనివి, సమానత్వ పరిక్షి, పౌరాణిక్యాన్నివికి అని దిష్టాంతి ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

బొంబాయిలో

బొంబాయి, జనవరి 2— నేడిక్కడ ఆజాద్ మైదానంలో ఈద్-ఉల్-ఫితర్ ఉత్సవాల సందర్భంలో వేలాది ముస్లిములు గుమిగూడి ప్రార్థనలు జరిపారు

ప్రార్థనలు జరిపినవారిలో మహారాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ రఫిక్ జకారియా, మహారాష్ట్ర పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్. ఎం. మహేపిల్లా, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. పాటిల్, బొంబాయిలోని సిరియన్ కాథలిక్ జరల్ శ్రీ లోబో ఎల్. ఎలో ఉన్నారు.

పాల్గొనడం తరువాత జకారియా మీడియా జరిపిన విలేకరులతో ప్రసంగిస్తూ

విజయవాడలో రంజాన్ ప్రార్థనలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 2—

రంజాన్ పండుగ సందర్భంలో నేడిక్కడ 16 మసీదులలో స్థానిక ముస్లింలు ప్రార్థనలు జరిపారు.

చర్చిపేటలో ఈద్-గా వద్ద ప్రార్థనలకై ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వివిధ మసీదులలో కాక ఈద్-గా వద్ద సుమారు 16 వేల ముస్లింలు సమావేశమై సంప్రదాయ పద్ధతిగా ప్రార్థనలు జరిపారు. పోటు బాగా కారణంగా రోడ్డు మీద మంచే కొందరు ప్రార్థనలు జరుపవలసి వచ్చింది.

గోడుమల కొరత వల్ల పంపదార ధర అధికంగా వుండడం వల్ల సేమ్యాలు తయారు చేసుకోవడం సామాన్య జనులకు అతి కష్టమయినదని ముస్లిం పెద్దలు తెలియజేశారు.

విజయవాడలో అధికారుల ఆధీనంలో పండుగకు ప్రత్యేకంగా సరవరా చేయడకు సరుకు వున్నదని సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి అదేశం రానికారణంగా ఎడుదల చేయనలు తెలియవచ్చింది.

ఇండియాలో సిరపడాలని గఫరఖాన్ ఆకాంక్ష

డాక్టర్ భంగీ వెల్లడి

మోగా, జనవరి 2— భారత పభుత్వం గణక్ లాంతు ప్రాయంగా అహ్వానించే ఎడంలో ఇండియా వచ్చి స్థిరపడాలని ఖాన్ అబ్దుల్ గఫరఖాన్ ఆశలపిస్తున్నారని అఖిల భారత పరిహద్దు గాంధి సమర్థకుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ దేశ్‌రాజ్ భంగీ పత్రికలకు వెల్లడించారు.

ఇండియాను ఇంకా తాను స్వదేశంగానే భావిస్తున్నట్లు తాను ఇటీవల కబూల్ వెళ్ళినప్పుడు గఫరఖాన్ తనతో చెప్పారని డాక్టర్ భంగీ అన్నారు. భారత ప్రజలు తనను అనుదరులను విస్మరించారని పరిహద్దు గాంధి బాధపడుతున్నారని అయిన అన్నారు.

డాక్టర్ భంగీ గఫరఖాన్‌కు సన్నిహిత పరిహద్దుడు.

ఇండియా రిపబ్లిక్ దినోత్సవాలను జరుపుకున్నప్పుడు ఈ మాసంలో గఫరఖాన్‌ను ఇండియా సందర్శించవలసిందిగా ఆహ్వానాన్ని పంపాలని డాక్టర్ భంగీ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

"భాషా సమస్యపై రాజీ ధోరణితో వ్యవహరించాలి"

దేశ సమైక్యతకు భంగం కలిగించే చర్యలకు దిగవలసని రాజాజీ ఉద్బోధ

మద్రాసు, జనవరి 2—

"దక్షిణాదికి ప్రత్యేక సౌకర్యాలు కావాలని నే నేమీ కోరిందం లేదు.

హిందీ ప్రాంతాలలో హిందీ అభివృద్ధికి కూడా నే నేమీ అడ్డుపడటం లేదు" అని శ్రీ సి. రాజగోపాలాచారి స్వరాజ్య పార్టీ సంచికలో స్పష్టం చేశారు.

అన్ని ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందాలనే తాము అభిప్రాయపడుతున్నాము. అన్ని ప్రాంతాలవారికి న్యాయం జరగాలని, దేశం సమైక్యంగా వుండాలని కాంక్షిస్తున్నామని శ్రీ రాజగోపాలాచారి వివరించారు.

దేశంలో అధికార భాషలుగా రెండు భాషలు వుండడానికి వీలు లేదనీ, అధికంగా జరిగే పక్షంలో పరిపాలనా వ్యవహారాల విషయంలో దేశం రెండు ముక్కలుగా చీలిపోగలదని అయిన హెచ్చరించారు. రక్షణాల రాజకీయంగా విడిపోవడానికి అవకాశం కలగగలదని అన్నారు.

దేశ అధికారభాషగా ఇంగ్లీషు గాని లేదా హిందీ గాని ఒక్కటి మాత్రమే వుండాలని. దేశ సమైక్యతను విస్మరించి వాటిల్లకుండా వుండాలంటే ఒకే అధికార భాష వుండడం అవసరమని అయిన స్పష్టం చేశారు.

వాణిజ్యం, ఆర్థిక వ్యవహారాలలో ఇండియా చీలిపోవడానికి అవకాశం లేదని ఈ రంగంలో హిందీ ప్రముఖ పాత్ర వహిస్తుందని అన్నారు.

"వ్యాపార వేత్తలలో అధిక సంఖ్యాకులు విదేశీయులే కాకుండా హిందీ, ప్రభుత్వ వ్యవహారాలకు, న్యాయ వ్యవహారాలకు, కార్యాలయ విద్యా ప్రయోజనాలకు హిందీ తగినదని కూడా అందరు అంగీకరిస్తారని, అయితే వాణిజ్య, వ్యాపార వ్యవహారాలకు హిందీ మిక్కిలి అనుకూలమైనదని రాజాజీ పేర్కొన్నారు.

మొత్తం దేశంలో అధికార వ్యవహారాలకు, కనీసం విద్యకు ఇంగ్లీషు పంథాను కొనసాగించవచ్చునే, టెలివిజన్ భాషగా వాడవచ్చునని రాజగోపాలాచారి వివరించారు.

హిందీ వినియోగానికి, తగిన ప్రయోజనాలకు హిందీని విస్తరించే క్రమంలో ముందు, అహిందీ హిందేయేతర ప్రాంతాలు ఎక్కువగా సహకరించగలవని అయిన పేర్కొన్నారు హిందీయేతర ప్రజలు, హిందీ ప్రజలు పరస్పరం కలహించుకుని, దేశ సమైక్యతకు భంగం కలిగించడానికి బదులుగా అధికులు రాజ్య ధోరణితో వ్యవహరించడం యుక్తమని రాజాజీ స్పష్టం చేశారు.

డి. ఎమ్. కె వ్యవహారాలు: రాజాజీ హెచ్చరిక

కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధికారంలో వున్నప్పుడు కాంగ్రెసు నాయకులు, కాంగ్రెసు వాదులు పెక్కు అన్యాయాలు చేశారని, అటి పరిస్థితి పునరావృత్తం కాకుండా చూడవలసిందిగా ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో వున్న డి. ఎం. కె. పి రాజాజీ హెచ్చరించారు.

పరిపాలనా వ్యవహారాలలో డి ఎం కె. వారు అనవసరంగా జోక్యం చేసుకొంటున్నారని తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పిన ఆరోపణ విషయమై ప్రస్తావించి, పరిపాలనా వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం కాని లేదా పరిపాలనా వ్యవహారాలను కలెక్టర్లకు, మాజీ స్పెక్టర్లకు, పోలీసు అధికారులకు విడిచినట్లయితే, అట్టి పర్యవసానంగా కొన్ని సత్ఫలితాలు కలుగుతాయనటికి, అధికారంలో వున్నప్పుడు నాయకుడు లేకుండా నాశనం చేయగలరని రాజాజీ హెచ్చరించారు.

1968 జనవరి 3 బుధవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ చవితి
దనిష్ఠ: తె॥ 5.39 ధనిష్ఠ: తె॥ 4.48
వర్జ్యం: ఉ॥ 8.03 నుంచి 10.10 వరకు

1968 జనవరి 4 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ పంచమి
వంతమి: తె॥ 6.01 శతభిషం: తె॥ 5.43
వర్జ్యం: ఉ॥ 12.18 నుంచి 1.58 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మసిపూసి మారేడుకాయ

ఆంధ్రప్రదేశ్‌కు రైల్వేశాఖ కొత్త సంవత్సరానికి ఒక కానుక ఇచ్చింది, దానిపేరు దక్షిణ ఎక్స్‌ప్రెస్.

అయితే, అది నిజంగా కానుక కాదు; కానుకవలె కనిపిస్తుంది. ఒకవేళ కానుకే అయితే. రైల్వేశాఖ దృష్టిలో అది కానుక, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అది మసిపూసిన మారేడుకాయ.

న్యూఢిల్లీ, హైదరాబాదుల మధ్య ప్రయాణికులకు జి. టి., సదరన్ ఎక్స్‌ప్రెస్సుల ద్వారా లభిస్తున్న సౌకర్యాలుకాక, సరాసరి నడిచే కొత్తరైలు కావాలని ఆంధ్రులు కోరారు. దీనికి రైల్వేశాఖ మొదట అంగీకరించింది. ఆ తర్వాత ఎందువల్లనో ఆంధ్రప్రదేశ్‌కు కొత్త రైలును ఇవ్వడానికి దానికి బుద్ధిపుటలేదు. జి. టి. ఎక్స్‌ప్రెస్‌లోనే హైదరాబాదుకు అదనంగా — ఇప్పుడున్నవి కాక — మరికొన్ని బోగీలను తగిలించడానికి నిశ్చయించింది. ఇప్పుడు అదికూడా లేదు.

ఇదివరలో న్యూఢిల్లీ, హైదరాబాదుల మధ్య ప్రయాణికులు జి టి. ఎక్స్‌ప్రెస్‌లో గాని, సదరన్ ఎక్స్‌ప్రెస్‌లో గాని ప్రయాణం చేయడానికి సౌకర్యం వుండేది. ఇప్పుడు వారికి వున్న దొకటే రైలు. దాని పేరు దక్షిణ ఎక్స్‌ప్రెస్. కొత్తది రాకపోగా ఉన్నదికూడా ఊడిపోయినట్టయింది.

రైల్వే శాఖకు ఆంధ్రప్రదేశ్‌పై ఇంత ఆగ్రహ మెందుకో తెలియదు. మొన్న ఒకటవ తేదీన హైదరాబాదులో ప్రారంభోత్సవం జరిగిన దక్షిణ ఎక్స్‌ప్రెస్ నిజానికి కొత్త రైలు కాదు. అది పూర్తిగా దక్షిణ ఎక్స్‌ప్రెస్ కూడా కాదు.

న్యూఢిల్లీ నుంచి మద్రాసుకు బయలుదేరే దక్షిణ ఎక్స్‌ప్రెస్ కాజీపేట వరకే ఆ పేరుతో చెలామణీ అవుతుంది. అక్కడినుంచి కాజీపేట-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌గా మారిపోతుంది. దక్షిణ ఎక్స్‌ప్రెస్ పేరుతో అది మద్రాసు రావడానికి వీలు లేదని తమిళులు అభ్యంతరం చెప్పి వుంటారు.

ఏమైనా న్యూఢిల్లీ నుంచి బయలుదేరే దక్షిణ ఎక్స్‌ప్రెస్‌లో మొత్తం 15 కోచ్‌లు వుంటాయట. వాటిలో ఏడు కోచ్‌లు కాజీపేట వద్ద విడిపోయి హైదరాబాదు వెడతాయి. అదేనన్న మాట ఆంధ్రప్రదేశ్‌కు రైల్వేశాఖ ప్రసాదించిన "దక్షిణ ఎక్స్‌ప్రెస్". మిగతా ఎనిమిది కోచ్‌లు కాజీపేట - మద్రాసు ఎక్స్‌ప్రెస్‌గా మద్రాసు వెడతాయి.

మొత్తంపై ఇదంతా ప్రయాణీకులకు పెద్ద గందరగోళం కల్పించక మానదు. ఇంతవరకు వున్న రెండు ఎక్స్‌ప్రెస్‌లకు తోడు మరొక సరాసరి ఎక్స్‌ప్రెస్ సౌకర్యాన్ని హైదరాబాదు వారికి కల్పించవలసిందని కోరితే మొదట అంగీకరించి కూడా, చివరకు ఒక్కదాన్నే ఇవ్వడానికి రైల్వే శాఖ ఎందుకు నిశ్చయించిందో తెలియదు. ఈ గందరగోళంవాలక పేరు మార్పు ఒకటి. పూర్వపు సదరన్ ఎక్స్‌ప్రెస్ పేరును దక్షిణ ఎక్స్‌ప్రెస్‌గా మార్చితే దాని కిది తర్జుమా అని ఊహించుకోవచ్చు. అలాజరగలేదు. సదరన్ ఎక్స్‌ప్రెస్‌ను గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌గా మార్చారు. పూర్వపు గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను దక్షిణ ఎక్స్‌ప్రెస్‌గా మార్చారు. తిరిగి దక్షిణ ఎక్స్‌ప్రెస్‌ను కాజీపేట నుంచి దక్షిణానికి కాజీపేట-మద్రాసు ఎక్స్‌ప్రెస్‌గా మార్చారు.

ఈ గందరగోళాన్ని సృష్టించడంలో రైల్వే శాఖ ఉద్దేశాన్ని అర్థం చేసుకొనడం ఎంతకిష్టమో దక్షిణ ఎక్స్‌ప్రెస్ అనేమాటలో హిందీ పదం వుందని మద్రాసువారు చెప్పిన అభ్యంతరాన్ని అర్థంచేసుకొనడంకూడా అంతే కష్టం. "దక్షిణ" అనే పదం విజ్ఞానికి హిందీ కాదు. అది సంస్కృతపదం. హిందీతోపాటు సంస్కృతంకూడా పనికిరాదనేవరకు తమిళులు వెడితే అంతకంటె సంకుచితత్వం మరి వుండబోదు. ఈ లెక్కన కరుణానిధి, మనోహరన్ వంటి డి. ఎం. కె. నాయకు లెందరో తమ పేర్లను తమిళీకరించుకోవలసి వుంటుంది.

మొత్తం మీద ఈ గందరగోళంవల్ల నష్టపడేది ఆంధ్రులు, వారు కోరినది రాకపోగా ఉన్నసౌకర్యాలుకూడా పోయాయి. ఈ అన్యాయాన్ని చక్కదిద్దాలని ఆంధ్రులు రైల్వేశాఖపై తీసుకురావాలి.

విద్య, జీవితం

"విద్య లేనివాడు వింత పశువు" అన్నారు. నిజమే. అసలు విద్యలేనిదానికంటె ఏదో ఒక విద్య, ఏదో మేరకు వుండడం మంచిదే.

కాని, నేర్చిన విద్యకు, జీవితానికి సన్నిహిత సంబంధం వుండాలి. సంఘజీవితాన్ని ఏ కొంతయినా అభివృద్ధి చేయడానికి విద్య ఉపయోగపడాలి. జీవితంతో సంబంధం లేని విద్య నేలవిడిచిన సాము వంటిది. కనుకనే ఒకప్పుడు గాంధీజీ కుష్కమైన విజ్ఞానార్జన కంటె వృత్తి విద్యలకు ప్రాధాన్య మివ్వాలనేవారు.

మొన్న కలకత్తాలో ఇంజనీర్ల సంస్థ భవనాలకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ ఈవిషయాన్నే ఉద్ఘాటించారు. ఇంజనీరింగ్ విద్యనే తీసుకుంటే, జీవితానవరాలకు అది ఏ విధంగా దూరమౌతున్నదీ ఆయన సోదాహరణంగా నిరూపించారు. కాలేజీలలో చదివిన ఇంజనీరింగ్ చదువుకు, మన పరిశ్రమల అవసరాలకు పొంతనలేదని ఆయన అన్నారు.

ప్రస్తుతం ఇంజనీర్లలో నిరుద్యోగం హెచ్చుగా వుండడానికి కారణం కూడా ఇదే. అయిదేళ్ళో, ఆరేళ్ళో కష్టపడి, డబ్బు ఖర్చుపెట్టి చదువుకుని, చివరికి నిరుద్యోగాన్ని ఎదుర్కోవలసి రావడం ఎంత శోచనీయమో చెప్పనక్కరలేదు.

మన దేశావసరాలకు, ముఖ్యంగా వివిధ పరిశ్రమల అవసరాలకు తగినట్టుగా వివిధ శాఖల ఇంజనీరింగ్ కోర్సులను తగ్గించడమో హెచ్చించడమో జరిగితే ఈ బాధ చాలవరకు తొలగుతుంది. ప్రస్తుతం మెకానికల్ ఇంజనీర్ల కొరతకు, సివిల్, రేడియో, ఎలక్ట్రికల్ మొదలైన ఇంజనీరింగ్ చదివినవారు కావలసినదానికంటె హెచ్చుగా వుండడానికి సరియైన ప్లానింగ్ లేకపోవడమే కారణంకాదా?

అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెపే దృష్టి సారించక, ఇంజనీరింగ్ పట్టభద్రులు తమ సమస్యలను తామే ఆత్మవిశ్వాసంతో పరిష్కరించుకొనడానికి యత్నించడం కూడా అవసరం. నలుగు రైదుగురు ఇంజనీర్లు కలిసి సహకార విధానంలో తమకు, దేశానికి కూడా సహాయకరం కాగల కృషి ఎంతైనా చేయవచ్చు. ఇంజనీరింగ్ బోధనే కాదు, విద్యార్థులలో అటి ఆత్మవిశ్వాసాన్ని, శక్తి, సామర్థ్యాలను పెంపొందించడం కూడా తమ కర్తవ్యంగా ఇంజనీరింగ్ విద్యాలయాలు భావించాలి. అప్పుడే అవినేర్చే విద్యకు సార్థకత.

వెర్రి వెయ్యివిధాలు

దేనికైనా మితివుండాలి. మితి వుంటేనే రాణింపు, ప్రయోజనం.

ఉన్నట్టుండి ఒక్కొక్కదానికి ఏదో ఒకదానిలో కొత్తరికార్డు స్థాపించాలని బుద్ధిపుడుతుంది. దానివల ఏదైనా ప్రయోజనం వున్నదా అని ఆలోచించడు. తనపేరు కానీవు నలుగురి నోళ్లలో పడితేచాలు, జన్మ చరితార్థమైనట్టే వాడి భావన.

ఇలా తాత్కాలిక కీర్తికోసం రకరకాల పనులుచేసే వాళ్లుంటారు. కొందరు నడకలో, కొందరు వాగుడులో, కొందరు తిండిలో, కొందరు నాట్యంలో, కొందరు సైకిల్‌త్రొక్కడంలో, కొందరు సజీవసమాధి కావడంలో కొత్తరికార్డులు స్థాపిస్తారు.

దక్షిణ ఆఫ్రికాలో ఒకడు విష సర్పాలు తిరిగే గోతిలో 70 గంటలపాటు గడపదలుచుకున్నాడట. ఇదివరకు వాడే 48 గంటలసేపు వున్నాడట. ఆ రికార్డును అధిగమించాలని వాడి తాపత్రయం.

సరే, 70 గంటలపాటు గోతిలోవుంటాడు. పాములు వాడిని కాటు వేయవచ్చు మానవచ్చు; వాడు బ్రతకవచ్చు, లేదా చనిపోవచ్చు; అయితే, దేని కిదంతా? ఎవరిని ఉద్ధరించడానికి? ఏమి సాధించినట్టు? ఇటువంటివారికోసం ప్రత్యేకంగా విచారణసంఘాలు పెడితే మంచిది.

హైదరాబాద్ మహాసభ ముందున్న సమస్య

కాంగ్రెసు పునరుజ్జీవన సాధ్యమా?

కాంగ్రెసు 71వ మహాసభ రేపు జనవరి 7 వ తేదినుంచి హైదరాబాద్‌లో జరుగనున్నది. ఆ సభకు వచ్చే ప్రతినిధులు, నాయకులు స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెసును గురించి గాంధీజీ ఏమి చెప్పింది జ్ఞాపకం చేసుకొనక తప్పదు. కాంగ్రెసే కనుక అప్పట్ట రూపంలోవుంటే, దాన్ని వ్యక్తిగత వసతులు అధికార విసామవులు తమ స్వార్థానికి వుపయోగించుకుంటారని, ఒకప్పుడు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగినపోరాటంలో జాతీయ వేదికగావున్న ఆ సంస్థకు వాడు అప్రతిష్ఠ తెచ్చిపెడతాని గాంధీజీ ఎంత అద్భుతమైన దూరదృష్టితో హెచ్చరించారు.

అసలు మహారాష్ట్రలోని సాంగిలో జరుగవలసిన కాంగ్రెసు మహాసభ అక్కడ జరుగకుండాపోయిన పద్ధతిని చూస్తే, ఒకప్పుడు కాంగ్రెసుకు పెట్టని కోటగా పరిగణించబడుతున్న మహారాష్ట్రంలో కూడా దాని పలుకుబడి క్షీణిస్తున్నదా? అన్న అనుమానం కలుగుతున్నది.

కాంగ్రెసు మహాసభను మహారాష్ట్ర నుంచి మార్చివేయడానికిగల కారణం అందరికీ తెలిసిందే దానికి శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహించాలి. ఆయన మైసూరు నాయకుడు, మైసూరునుంచి తనకు బెల్గాం మొదలైనప్రాంతాలు రావాలని మహారాష్ట్ర చేస్తున్న వాదాన్ని మైసూరు ప్రతిఘటిస్తున్నది. అందువల్ల, నిజలింగప్ప అంటే మహారాష్ట్రలోని తీవ్రవాదులకు యిష్టంలేదు.

కాగా, మహాసభను సాంగ్లి నుంచి మార్చు చేయడంలో గిల ప్రాముఖ్యం మనకు అర్థమవుతూనే వుంది. మరొకవిషయంలో అంటే, ఈ వివాదాలు కాంగ్రెసు ఎదుర్కొని వుండేవి. మహారాష్ట్రలోని తీవ్రవాదుల వాదం సమంజసమని భావిస్తే వారిని కాంగ్రెసు సమర్థించి వుండేది. లేదా, వారివాదం, అన్యాయమని అనుకుంటే, వారిని ప్రతిఘటించి వుండేది. అంతేకాని, ఏ పరిస్థితిలోను కాంగ్రెసు మహాసభ స్థలాన్ని మార్చి వుండేదికాదు. అప్పుడు కాంగ్రెసు ఒక లక్ష్యం కోసం, ఆదర్శం కోసం పోరాడింది. ఇప్పుడది ఈ లక్ష్యాన్ని ఎదుర్కొనకుండా మరొక రాష్ట్రానికి తన సమావేశస్థలాన్ని మార్చుకున్నది.

కాగా, మహాసభ స్థలం మార్చుకు అధికారపూర్వకంగా ఏమి కారణం చెప్పబడినప్పటికీ, (కొయినా టూరిస్ట్ వంటున్నాడు.) ఈ మార్పును బట్టి దేశంలోని పెక్కు ప్రాంతాలలో కాంగ్రెసు పట్ల జనులు దేరిన అసంతృప్తిని ప్రతినిధులు గ్రహించడం అవసరం. ఇప్పుడు కాంగ్రెసును, దాని కొత్త అధ్యక్షుని ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యఇదే. కాంగ్రెసు స్వార్థపరులు, కలవారి పార్టీగా దాలామంది పరిగణిస్తున్నారు.

అయితే, పన్నగిల్లిపోతున్న కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడడానికి సమర్థులు జరగక పోవడంలేదు. మాజీ సంస్థానాధీశులు తిరణాలను, ప్రత్యేక పౌకర్యాలను రద్దుచేయాలని పి. ఐ. పి. ఆ మధ్య చేసిన తీర్మానం ప్రభుత్వాన్ని చిక్కు పరిస్థితిలో పెట్టింది. కాని, కాంగ్రెసు వాదులలో హృదయపరివర్తన రాకుండా ఇలాంటి కళ్ళనీళ్ళ తుడుపు వ్యవహారాలవల్ల ప్రయోజనంలేదు.

ఆత్మ పరిశోధన అవసరం కాదా?

కాగా, హైదరాబాద్ కాంగ్రెసు మహాసభ ముందున్న ప్రాథమిక సమస్య — తత్మ పరిశోధన చేసుకొనడం. వంసలో ప్రజాస్వామిక ధోరణి పూర్తిగా ప్రవేశపెట్టితే, దిన్నివమవం పాదిదుచ్చు ఈ సమస్య సంస్థలో ఎవరైనా ప్రశ్నిక రావాలంటే, వాడు ఒక ప్రముఖనాయకుని పట్టువాడు, ఆయన సంస్థలోని ఇరవై మంది నాయకులను పట్టుకుని ఈ వ్యక్తి కావలసిన పని చేసి పెడతాడు.

బ్రిటన్‌లోని పద్ధతి

ఇంగ్లండులో పరిస్థితి ఇదివరకు, అక్కడ లేబర్ పార్టీ బియోజక వర్గాల వారిగా పరిపక్వతచెందింది. ఆ నియోజకవర్గ లేబరీపార్టీ కమిటీలకు తమ కార్యవర్గాన్ని, చివరికి పార్లమెంటుకు అభ్యర్థులను నిర్ణయించే సంపూర్ణాధికారం వుంది. ఈ విషయంలో మన దేశంలోవలె అధిష్ఠాన వర్గంకాని, కేంద్ర పార్లమెంటరీ బోర్డుకాని జోక్యంకల్పించుకోవు. అందువల్ల, పార్లమెంటు సభ్యుడు కావలసుకున్న వ్యక్తి బియోజక వర్గంలోని తన పార్టీ కార్యకర్తలతోను, వారిద్వారా ప్రజలతోను సంబంధం పెట్టుకొనక తప్పదు. అంతేకాని, లండన్‌లో కూర్చునే నాయకుల దయా దాక్షిణ్యాలకోసం అతడు ప్రాకులాడనక్కరలేదు. అలాగే అమెరికాలోకూడా కింది స్థాయిలో ప్రజాస్వామ్యం తక్కువగా సాగుతున్నది. మరి, మన దేశంలో ఢిల్లీలో కూర్చుని పెద్దలు నిర్ణయించే అభ్యర్థులకు బియోజకవర్గంలో కాని, అక్కడి ప్రజలతో కాని సంబంధం వుండడంలేదు. ఒకసారి ఎన్నికలైన తర్వాత ఇక ఆ బియోజకవర్గాన్ని గురించి ఎలా చింతించవలసిన అవసరమే వారికి వుండడంలేదు.

ఈ విధమైన ప్రజాస్వామిక వ్యతిరేకధోరణి వల్ల కాంగ్రెసు వాదులు ప్రజలకు దూరమౌతున్నారు. అత్యంతశీఘ్రంలో కాంగ్రెసు పరిశుద్ధంగా మిగిలిన్నంకాకుండా వుండాలంటే ఈ పోకడను హైదరాబాదు కాంగ్రెసులో పన్నిచెప్పాలి.

జాతీయకరణ సమస్య

ఇదేకాక, బ్యాంకులపై సోషల్ కంట్రోలు, జనరల్ ఇన్సూరెన్స్, పిసుర్యుల పెనువ్యవలను కూడా కాంగ్రెసు ఎదుర్కొనవలసివుంది. ఈ పంసలను ప్రయివేటు సంస్థల నుంచి ప్రభుత్వం స్వాధీనంచేసుకోవాలని తీవ్రమైన ఆందోళన బయలుదేరుతున్నది. బ్యాంకుల జాతీయకరణ అనే ఆందోళన వాటిని సోషల్ కంట్రోలులో వుంచాలన్న వాదంవల్ల కొంచెం తప్పుతుంది. సోషల్ కంట్రోలు అంటే శ్రీ మురార్జీదేశాయి సవరించిన్నట్టు కేంద్రీకరణకు విస్తృతమైందిగాదు ఇప్పటి తర్కలనుబట్టిచూ పే, రిజర్వ్‌బ్యాంకుకు హెచ్చు అధికారాలు అప్పగించటం కనిపిస్తున్నది. సోషల్ కంట్రోలు కాంగ్రెసు అంగీకరించినప్పుడు అది ఇందుకు పనికిరాదంటే ఈ విషయాన్ని హైదరాబాద్ మహాసభ శేల్చాలి.

విశాఖ నుంచి కాంగ్రెసు వలంటీర్లు

150 మంది హైదరాబాద్ వెడుతున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, జనవరి 2— హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న అఖిల భారత కాంగ్రెసు మహాసభల సందర్భంలో 150 మంది కాంగ్రెసు కార్యకర్తలు ఎస్.ఎస్. పట్టాభి (శ్రీ మసుకొండ వెంకటేశ్వర్లు నాయకత్వాన విశాఖ నుంచి అరవై తెదీన బయలుదేరుతున్నారు.

విశాఖ యువజన కాంగ్రెసు, పట్టణ కాంగ్రెసు కమిటీ, హార్బర్ యువజన కాంగ్రెసు, హిందుస్థాన్ షిప్‌యార్డు యూత్ కాంగ్రెసు, విశాఖ మహిళా కాంగ్రెసు కార్యకర్తలు మొత్తం 150 మంది వీరిలో వున్నారు.

హైదరాబాద్ నుంచి న్యూఢిల్లీకి ఎక్స్‌ప్రెస్ రైలు

హైదరాబాద్, జనవరి 2— సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ డి. ఎస్. చోప్రా నిన్న రాత్రి ఇక్కడి నాంపల్లి స్టేషన్‌లో హైదరాబాద్-న్యూఢిల్లీ దక్షిణ ఎక్స్‌ప్రెస్‌కు ప్రారంభోత్సవం చేశారు.

రాష్ట్ర రాజధాని నుంచి న్యూఢిల్లీ వరకు నడుస్తున్న మొదటి రైలు ఇదే.

ఈ రాత్రి కాజీపేట, న్యూఢిల్లీల మధ్య డీజిల్ ఇంజన్ సహాయంతో నడుస్తుంది. అది సుమారు 35 గంటలలో 1043 మైళ్ళు ప్రయాణిస్తుంది.

దక్షిణ ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ నుంచి ఎనిమిది బోగీలతో ప్రారంభమై, కాజీపేట వద్ద మద్రాసు-కాజీపేట ఎక్స్‌ప్రెస్‌లోని మూడు బోగీలను కలుపుకొంటుంది. అదే విధంగా న్యూఢిల్లీనుంచి వచ్చే దక్షిణ ఎక్స్‌ప్రెస్‌కూడా కాజీపేటవద్ద కాజీపేట-మద్రాసు ఎక్స్‌ప్రెస్ బండిలోని సరాసరి బోగీలను కలుపుకొంటుంది.

వార్తలలోనివ్యక్తి

గుండెమార్పిడి శస్త్ర వైద్య నిపుణుడు

ప్రొఫెసర్ క్రిస్టియన్ బర్నార్డ్



మొన్న బొంబాయిలో నిర్యాణం చెందిన ప్రముఖ హిందుస్థానీ గాయకుడు పండిట్ ఓంకార్ నాథ్ ఠాకూర్

త్రుంచిన తల పెడతాడని శస్త్ర వైద్య రంగంలో ప్రసిద్ధులైన వారిని గురించి అవసరంలేదు. మానవునికి తలతీసి కొత్త తలను పెట్టడం సాధ్యం కాలేదు గాని రష్యాలో పక్కతలను మార్చి కొత్త తలను అతికించారు. గుండెతీసి గుండెను పెట్టడంకూడా ఏకాలో బికేపటౌన్‌లో సాధ్యమైనదన్న విషయం అందరికీ తెలిసిందే. అపూర్వమైన ఈ శస్త్రచికిత్స చేయబడిన వ్యక్తి పేరు లూయీ వాష్కాన్సీ. ఆ తర్వాత పద్దెనిది రోజులపాటు జీవించి, మరణించాడు. అయితే, ఆయన మరణించింది గుండెమార్పిడి శస్త్రచికిత్సలో లోపంవల్ల కాదు. న్యుమోనియా వ్యాధి అయిన మృతికి కారణం. కాగా, అసాధ్యమని భావించబడిన గుండె మార్పిడిని మానవుడు సాధించాడు దక్షిణాఫ్రికాలో కేపటౌన్ ఆసుపత్రిలో ఈ అద్భుత విజయాన్ని సాధించిన ఘనత ప్రొఫెసర్ క్రిస్టియన్ బర్నార్డ్‌ది.

తామ నాటిన కొత్త గుండె యథాప్రకారంగా కొట్టుకోవడం చూచి ప్రొఫెసర్ బర్నార్డ్ ఎనలేని ఆనందం పొందివుండాలి. గతంలో ఇలాంటి విజయాన్ని ఎవ్వరూ సాధించలేదు ఇందుకు శస్త్ర వైద్యనైపుణ్యమేకాక, ఎంతో మనోధైర్యం కూడా అవసరం. అద్భుతమైన ఈ శస్త్రచికిత్స జరిగి, ఆ గుండె "లబ్‌డబ్" అని కొట్టుకుంటున్నప్పుడు శ్రీ బర్నార్డ్ తాను నవజీవిత ప్రదాత అని భావించి వుంటాడా? లేకపోతే, అవన దైవమని అనుకొని వుంటాడా? కాని, ఆయన ఈ విషయాన్ని గురించి ఆలోచించడానికి వ్యవధిలేదని, తాను కొత్త జీవితం ప్రసాదించిన వాష్కాన్సీ ప్రాణం కాపాడా కే ఆయన ఆహోరాత్రాలు కృషి చేశారని ఆయన సహచరవైద్యులు తెలియజేశారు. ఎరకాయ ప్రవేశం చేసిన ఆ హృదయకోశం ఏ విమిషాన ఎమి పీచీ పెడుతుందోనని శ్రీ బర్నార్డ్ అనుక్షణం దాన్ని వెయ్యి కళ్ళతో కనిపెడుతూ ఆ గుండె వారితప్పకుండా జాగ్రత్త పడ్డారట.

శ్రీ బర్నార్డ్ రెండు సంవత్సరాల క్రితం దేశం వచ్చి ఢిల్లీలోని అలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో పదిరోజులపాటు వున్నారు. ఆ బర్నార్డ్ విరామం లేకుండా కొత్తవిషయాల పరిశోధన, అన్వేషణలలో నే మునిగివుంటాడు, వెచ్చుకున్నది స్వల్పం. నేర్చుకోవలసింది అనల్పమని ఆయన భావం.

శ్రీ బర్నార్డ్ బ్రిటన్‌లో జన్మించాడు. అమెరికాలో విద్యాభ్యాసం చేశాడు. తుదకు దక్షిణాఫ్రికాలో స్థిరపడ్డాడు. ఆయన రేసెస్‌లో ఆయనది అమృతహస్తమంటారు. ఆయన తిమ్మెడు మారినికూడా గొప్ప శస్త్రవైద్యుడు. మొన్నటి కేపటౌన్ శస్త్రచికిత్సలో అన్నకు అయిన కుడి కుడిగా వున్నాడు. శ్రీ బర్నార్డ్ యిక ఇతడుల జేబులలోని సిగరెట్లను తగలబెట్టాడట.

ఇప్పుడు కేపటౌన్‌లో ఒకరకంతి వైద్యులకి గుండెమార్పిడికి అడిగినవారు బోలెడుమంగుతున్నారు. దీనికి కూడా ప్రొఫెసర్ బర్నార్డ్ నాయకత్వం వహిస్తారనడంలో సందేహం లేదు. ఈసారి ఈ ఆపరేషన్ మరింత జయప్రదం కాగలదని ఆశించవచ్చు.

శ్రీ బర్నార్డ్ వయస్సు 44 సంవత్సరాలు.

—టి.

శ్రీ కాత్యాయన్

ఇజ్రాయెల్‌చే ఈజిప్టు ఖైదీల అప్పగింత

టెల్ అవీవ్, జనవరి 2 — ఇజ్రాయెల్ నిన్న 502 మంది అరబ్ రిపబ్లిక్ ఖైదీలను సూయెజ్ కాల్వ మీదుగా స్వదేశం పంపింది. వారిలో ఇద్దరు ఉద్యోగులు కూడా వున్నారు గతజూన్‌లో అరబ్-ఇజ్రాయెల్ యుద్ధంముగిసిన తర్వాత గాయపడిన ఖైదీలను ఇజ్రాయెల్ స్వదేశం పంపడం ఇది ప్రథమం.

అత్తిలా కిరంలో ఇప్పటికి వాళ్లువేల మంది అరబ్ రిపబ్లిక్ ఖైదీలు కలరని, వారిలో తొమ్మిది మంది జనరల్స్ కూడా వున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

గినీ ప్రెసిడెంట్‌గా తిరిగి సెకుటూరె ఎన్నిక

డాకార్, జనవరి 2— గినీ ప్రెసిడెంటుగా శ్రీ మహ్మద్ సెకుటూరే నిన్న తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు పన్నర్మాత్ర ప్రకటించారు.

నేషనల్ అసెంబ్లీకి ఎన్నికైన 75 మంది సభ్యులలోను 16 మంది మహిళలు.

స్వయం కృషితో వార్త ఉపగ్రహాల నిర్మాణం

కేంద్ర మంత్రి శ్రీ గుజ్రాల్ వివరణ

జయపూర్, జనవరి 2— వార్త ఉపగ్రహాల ఉత్పత్తికి అవసరమైన విజ్ఞానసాధన సంపత్తిని సమకూర్చుకొనడంలోను, పరికరాలను తయారు చేయడంలోను ఇండియా అమితాసక్తి కలిగి వున్నదని నేడు కమ్యూనికేషన్ శాఖలో మంత్రి శ్రీ గుజ్రాల్ తెలియజేశారు.

ఈ విషయంలో విదేశ సహకారం అందుదాటులో వున్నప్పటికీ, ఈ పని స్వయముగా మనమే చేయాలని వాంఛిస్తున్నామని పేర్కొన్న పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన చెప్పారు.

ఇండియా తానుఉపగ్రహాలను తయారు చేయగల శక్తిని సంపాదించుకుంటుందని గర్వపడుతున్నదని, ఉపగ్రహ వార్త ప్రసారాల ఇంజినీరింగ్ విషయంలో స్వయం పర్యాప్తి సాధన పట్టుకుంది మనం దీనిని కృషి చేస్తున్నామని ఆయన అన్నారు.

అంతర్జాతీయ వివాదాలు బ్యాండం, హనోయిలో సమస్యలలో మీడియా ఉపగ్రహాన్ని ఏర్పాటు చేయవలసివున్నదని, పత్రికా జూన్ నాటికి ఇది ఏర్పాటు కాగలదని శ్రీ గుజ్రాల్ అన్నారు.

మొదట రెండు ఉపగ్రహాలను అట్లాంటిక్ మహాసముద్రంలోను, పసిఫిక్ మహాసముద్రంలోను ఏర్పాటు చేశారు.

ఈ ఉపగ్రహాలకు దాదాపు రెండు నుంచి మూడు వేల లక్షల డాలర్లు ఖర్చు కాగలదు. దీనిలో ఇండియా దాదాపు 70 లక్షల రూపాయలు భరించవలసివచ్చింది.

మొదటి భూఉపగ్రహం కేంద్రాన్ని 16 నెలల్లో పూనా సమీపంలోని అర్వి వద్ద నెలకొల్పనున్నట్లు మంత్రి తెలియజేశారు. దీనికి అయిదు కోట్ల రూపాయల ఖర్చు కాగలదు.

దేశంలో ఉపయోగపడే ఉపగ్రహ వ్యవస్థనుకూడా నెలకొల్పనున్నారని, ఇండియా వంటి మిక్కిలి విశాలమైన దేశంలో ఇది చాలా ప్రయోజనకరమని, వార్త ప్రసారాల విషయంలో ఇది ఖర్చుతక్కువ పద్ధతి అని ఆయన తెలియజేశారు.

60 లక్షలగల టెలెక్స్ ఎక్స్‌ఛేంజికి శ్రీ గుజ్రాల్ నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఈ టెలెక్స్ ప్రారంభంతో జయపూర్‌కు 19 ఇతర పట్టణాలతోను, 63 దేశాలతోను సంబంధాలు ఏర్పడినట్లయిన ఆయన వివరించారు.

వచ్చే ఏప్రిల్‌నాటికి మరి అయిదు నగరాలకు, 1969 అంతానికి 30 నగరాలకు టెలెక్స్ విస్తరించ చేయబడుతుందని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

కొత్త సంవత్సరానికి అపస్వరాలతో ప్రారంభోత్సవం

పాక్ విదేశాంగ మంత్రిచర్య

న్యూఢిల్లీ, జనవరి 2— పాకిస్థాన్ విదేశాంగ మంత్రి శ్రీ షరీఫుద్దీన్ పీర్జాదా కాశ్మీర్ సమస్యపై అనవసరాలను లేవనెత్తి తో నూతనసంవత్సరానికి నాంది ప్రస్తావన చేశారు.

ఇటీవల పార్లమెంటు ఆమోదించిన కట్టవలసిన కార్యక్రమాల (ఎజెండా) విషయంలో ప్రజల స్వయం నిర్ణయాధికారాన్ని వినియోగించుకోవడానికి ఉద్దేశించబడిందని ఆయన వ్యాఖ్యానించారు.

రెండురోజులక్రితం పనిలో పాకిస్థాన్ ప్రతినిధిబృందం ఈ విధాన ప్రతిపాదనంతా దృష్టికి తెస్తూ ఇది ఎంతమేని ఆరోపణ చేశారు.

పెత్తందారు

"పదవి మహత్యం"



సిలిగురి వద్ద ట్రక్కు దుర్ఘటన

ముగురు మరణంతోపాటు 28 మందికి గాయాలు

సిలిగురి, జనవరి 2 — సిలిగురి వద్ద జరిగిన ట్రక్కు దుర్ఘటనలో ముగురు మరణించగా 28మంది గాయపడడం జరిగింది. సోవోత్ వద్ద జాతీయ రహదారిమీద ప్రయాణంచేసే ట్రక్కు గోతిలోకి పరిగెత్తి పోయినందున ఈ దుర్ఘటన జరిగింది.

నగర్‌కట ఎస్టేట్ వద్ద రివిజన్ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనే ఉద్యోగులకు చెందినప్పుడు భార్యాపిల్లలతోసహా నూతన సంవత్సరం సందర్భంలో వాల్‌బజారు నుంచి ఇనపగుట్టకు వెడుతున్న సందర్భంగా ఈ ప్రమాదం సంభవించింది.

చనిపోయినవారిలో ప్రయాణికులు అతకోష్ బాధుడి హెడ్‌క్లర్క్ నరేంద్రనాథ్ బోసు డివిజన్ అకౌంటెంట్ డ్రైవరు ఉన్నారు.

గాయపడిన వారందరిని సిలిగురి ఆసుపత్రిలో చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం 18 గురిని బయటకు పంపించారు. మరొక ముగురి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలియవచ్చింది.

రాష్ట్రపతికి మదురై యూనివర్శిటీ డాక్టరేట్ డిగ్రీ

మదురై, జనవరి 2 — మదురై యూనివ

'రాజకీయ ఆశ్రయం ఇచ్చే హక్కు దౌత్య కార్యాలయాలకు లేదు'

అంతర్జాతీయసంప్రదాయాన్ని పాటించాలని ఇండియా ప్రభుత్వం అభ్యర్థన

జాదే సంఘటన దృష్ట్యా సర్క్యులర్ ద్వారా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 1—

భారతదేశంలోని విదేశీ దౌత్య కార్యాలయాలలో ఎవరికి రాజకీయ ఆశ్రయాన్ని ఇవ్వరాదని, ఈ అంతర్జాతీయ సంప్రదాయాన్ని పాటించాలని కేంద్రప్రభుత్వం నేడు ఢిల్లీలోని దౌత్య ప్రతినిధులను కోరింది.

భారత ప్రభుత్వం అన్ని దౌత్య కార్యాలయాలకు పంపిన సర్క్యులర్ లో ఎవరికైనా ఆశ్రయాన్ని ఇచ్చే హక్కు దౌత్య కార్యాలయాలకు కలదని తాను గుర్తించడంలేదని స్పష్టంచేసింది.

ఒక వేళ ఎవరైనా ఏ దౌత్యకార్యాలయాన్నైనా తాత్కాలికంగా కాని శాశ్వతంగా కాని ఆశ్రయం కోరే పక్షంలో అంగీకరించరాదని. ఆ సమాచారాన్ని విదేశాంగ వ్యవహారాల శాఖ వీసా బ్రాంచ్ కోరికకు వెంటనే తెలపాలని భారతప్రభుత్వం కోరింది.

ఈ మధ్య అమెరికా దౌత్య కార్యాలయంలో పోలియోట్ యువకుడు అజీజ్ బొలగ్ జాదే ఆశ్రయాన్ని కోరిన సంఘటన దృష్ట్యా ఈ సర్క్యులర్‌ను ప్రభుత్వం జారీచేసింది. శ్రీ జాదే అమెరికా దౌత్య కార్యాలయంలో ఐదు రోజులున్న తర్వాత భారత ప్రభుత్వ రక్షణకు వంపబడినాడు.

విదేశ దౌత్య కార్యాలయాలకు అంతరంగిక పేర్పును ఇవ్వడంలో గల ఉద్దేశం వాని ప్రతిపత్తిని గుర్తించి, భారతదేశంతో ఆ దేశాల స్నేహ సంబంధాలను పెంపొందించేయడానికనిని, తమ పరిమితులకు మించి విదేశీ దౌత్యకార్యాలయాలు వ్యవహరించరాదని భారత ప్రభుత్వం నేడు స్పష్టంచేసింది.

విదేశ దౌత్య కార్యాలయాలకు అంతరంగిక పేర్పును ఇవ్వడంలో గల ఉద్దేశం వాని ప్రతిపత్తిని గుర్తించి, భారతదేశంతో ఆ దేశాల స్నేహ సంబంధాలను పెంపొందించేయడానికనిని, తమ పరిమితులకు మించి విదేశీ దౌత్యకార్యాలయాలు వ్యవహరించరాదని భారత ప్రభుత్వం నేడు స్పష్టంచేసింది.

లండన్‌కు జాదే చేరిక

లండన్, జనవరి 1— నూ ఢిల్లీనుంచి లండన్ విమానాశ్రయంలో జాదే దిగగానే స్కాట్‌ల్యాండ్ యార్డు డిటెక్టివ్‌లు అయనను చుట్టుముట్టి అంబులెన్స్ కారులో తీసుకొని వెళ్ళారు.

జాదే బ్రిటన్‌లో రాజకీయ ఆశ్రయాన్ని కోరారు.

సర్వ ఆరోపణలో 70 గంటలు

బోస్టు ఎలిజబెత్, దక్షిణ ఆఫ్రికా, జనవరి 1— వందసర్వాలు తిరుగాడే ఒక గోడలో ఈ నెలలో 70 గంటలపాటు వుండగలని 40 సంవత్సరాల వయస్సుగల రొడీషియా దేశస్థుడు సంకల్పించాడు. వాటిలో మిక్కిలి భయంకర ఏడు సర్వాలు కూడా అనేకం వుండగలవట.

ప్రస్తుతపు 48 గంటల రికార్డును ఈ పర్యాయం అధిగమించడానికి జాన్ వెయిస్‌మన్ సంకల్పించాడు.

సర్వాల స్వభావాన్ని బాగా అధ్యయనం చేసిన వెయిస్‌మన్ అయిదవ రోజున నిద్రకు, పొగ్కాతో మ్మాత్రమే ఆ గోడలో ప్రవేశించగల రట. చేతులకు గ్లోవ్స్‌కూడా ధరించబోవడం లేదని అయన చెప్పారు.

రాత్రి సమయం మిక్కిలి సమాదరమని, ఆ సమయంలో వేడికోసం పాములు పక్కన చేరతాయని వెయిస్‌మన్ చెప్పాడు.

కడచినసారి రొడీషియాలోని బులవాయోలో చేసిన ప్రయత్నంలో వెయిస్‌మన్‌కు ఒక కోడె త్రాచు కాటు వేసింది. అయితే, కోరలు బాగా లోతుకు దిగకముందే పాముని వెయిస్‌మన్ అవతలికి నెట్టివేసి, ప్రాణాలతో బయటపడడం జరిగింది.

జౌళి, చక్కెర మిల్లుల అధునికీకరణకు అధిక ప్రాధాన్యం

ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ వెంకటాటామన్ వివరణ

కోయంబత్తూరు, జనవరి 1 — జౌళి మిల్లులు, సంబదార మిల్లులను పునర్నిర్మించి అధునికీకరణకు అధిక ప్రాధాన్య మివ్వాలని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్. వెంకటామన్ నేడు ఉద్ఘాటించాడు. ఇందు నిమిత్తం పథకం కేటాయింపును ప్లానింగ్ కమిషన్ యోచిస్తున్నట్టు అయన చెప్పారు.

దక్షిణ భారత మిల్లు యజమానుల సంఘ కార్యాలయం వద్ద నేటి సాయంత్రం వాణిజ్య ప్రతినిధులతో సర్వంలో పాల్గొంటూ శ్రీ ఆర్. వెంకటామన్ పై విధంగా అన్నాడు. దేశ పారిశ్రామిక కార్యనిర్వాహక సంప్రదాయ సిద్ధమైన పరిశ్రమలు ముఖ్యమైనవని అయనఅన్నాడు.

ఎస్.ఎస్.పి. ప్రతిపాదనకు చరణ్ సింగ్ నిరాకరణ

లక్నో, జనవరి 1— యు. పి. లోని సంయుక్త మంత్రివర్గం రాష్ట్ర శాసనసభ విశ్వాసాన్ని చూరగొనాలని సంయుక్త సోషలిస్టు పార్టీ చేసిన ప్రతిపాదనకు ముఖ్యమంత్రి శ్రీ చరణ్ సింగ్ నిరాకరించాడు.

గయలో జరిగిన ఎస్.ఎస్.పి. వార్షికసభల ఈ సందర్భంగా చేసిన తీర్మానంపై అయన వ్యాఖ్యానిస్తూ, మంత్రివర్గం ఆసెంబ్లీ విశ్వాసాన్ని చూరగొనవలసిన పరిస్థితులు ఏర్పడలేదని అన్నారు.

ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించ వలసింది ప్రతిపక్షాలని అయన వివరించారు.

6వ తేదీన రాజీనామాల సమర్పణ

గయ, జనవరి 1— జనవరి మూడవతేదీన తాము మోడీనగరికు వెడుతున్నామని ఉత్తరప్రదేశ్ గవర్నరు అయిదవతేదీన తిరిగి వచ్చిన తర్వాత అయనకు ఎస్. ఎస్. పి. మంత్రుల రాజీనామాలను అందచేస్తామని కార్మికమంత్రి శ్రీ ప్రభునారాయణ్‌సింగ్ నేడు ప్రకటించారు.

యు. పి. శాసనసభలో ఎస్. ఎస్. పి. సభ్యులు 44 మంది వున్నారు.

యు. పి. ప్రభుత్వంనుంచి ఎస్ ఎస్ పి. మంత్రుల నిష్క్రమణ నిర్ణయంపై ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ వ్యాఖ్యానించి నిరాకరించారని లక్నో వార్త.

ఇండియా తేయాకు ఎగుమతులు

సింహళంతో సంప్రతింపులకు ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, జనవరి 1—

విదేశాలలో తేయాకు విక్రయానికి సంబంధించిన సమస్యలను సింహళ ప్రభుత్వంతో చర్చించడానికి జనవరి మూడవ తేదీన ముగ్గురు సభ్యుల అధికార ప్రతినిధివర్గం ఇక్కడినుంచి వెడుతుంది. భారతదేశం తేయాకు ఎగుమతిలో మిగతా దేశాలకన్నా అగ్రస్థానంలో వున్నది.

1967 లో 20 కోట్ల 50 లక్షల కిలోగ్రాముల తేయాకును ఎగుమతిచేయడంతో ప్రపంచంలో తేయాకు ఎగుమతిచేసే దేశాలలో భారతదేశం అగ్రగామి అయింది. ఇంతవరకు సింహళానిది తేయాకు వరిక్రమలో అగ్రస్థానం.

1968 లో మనదేశం 17 కోట్ల 90 లక్షల కిలో గ్రాముల తేయాకును ఎగుమతి చేయగా 1966 లో 19 కోట్ల 90 లక్షల కిలోగ్రాముల తేయాకును ఎగుమతి చేశాము.

1966 లో భారత దేశంలో 37 కోట్ల 50 లక్షల కిలోగ్రాముల తేయాకు ఉత్పత్తి అయింది. 1967 లో 38 కోట్ల 6 లక్షల కిలోగ్రాముల తేయాకు ఉత్పత్తి అయింది. ఈ సమాచారాన్ని తేయాకు బోర్డు చైర్మెన్ నేటి ఉదయం కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేశ్‌సింగ్‌కు తెలిపారు.

భారత దేశంనుంచి సింహళం వెళ్ళే ప్రతినిధి వర్గానికి వాణిజ్య మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి.ఎన్. బెనర్జీ అధ్యక్షత వహిస్తాడు. జనవరి తొమ్మిది వరకు సంప్రతింపులు జరుగుతాయి.

మద్రాసు న్యాయశాఖ మంత్రి శ్రీ ఎన్. మాధవన్ డిసెంబర్ 31 వ తేదీన మాట్లాడుతూ, దేశ సాంఘిక, ఆర్థిక సమస్యలకు తగు పరిష్కారాలను కనుగొన్నప్పుడే ప్రజాదైనందిన సమస్యలు తక్కువఅగలవని పేర్కొన్నట్టు మదురై వార్త.

సూర్యుని చేరడానికి దగ్గర దారి!

బొంబాయి, జనవరి 1— బొంబాయి కింగ్స్ సర్కిల్ సమీపంలో ఒక చెట్టు చిటారు కొమ్మపై కూర్చుని వున్న దత్తారాం సీతారాం త్రాతే అనే 30 ఏండ్ల వయస్కుని రక్షించడానికి అయిదుగురు అగ్నిమాపక భటులు నిన్న నానా అవస్థ పడ్డారు.

సుమారు 30 అడుగులు ఎత్తువున్నచెట్టు చిటారుకొమ్మపై కూర్చుని వున్న అతనిని ఉదయం తొమ్మిది గంటలకు ఎవరో చూశారు. తరువాత చాలామంది అక్కడ గుంపులుగూడి చెట్టు నుంచి దిగిరావలసిందిగా కేకలు వేశారు. అయితే మరి నిమిషంలేవి త్రాతే చెట్టుమీంచి దిగిరాలేదు.

అగ్నిమాపక దళం వారికి ఈ విషయాన్ని తెలుపగా అయిదుగురు అగ్నిమాపక భటులు అక్కడికి వచ్చి త్రాతేను దిగిరావలసిందిగా హెచ్చరించారు.

తుదకు మధ్యాహ్నం 12 గంటలకు అగ్నిమాపక భటులలో ఇద్దరు చెట్టుపైకెక్కి మరి ముగ్గురి సాయంతో ఒక నిచెన మీదుగా త్రాతేను చెట్టు మీదనుంచి సురక్షితంగా దించారు.

సూర్యుని చేరుకునే విమిత్తం చెట్టు చివరకు ఎక్కినట్టు త్రాతే పోలీసులకు చెప్పాడు. తరువాత త్రాతే సూర్యునికి నమస్కారం చేశాడు.

పప్పుధాన్యాల పంటలపై పరిశోధనలు

వేసవిలో కూడా విజయవంతంగా పండించడానికి అవకాశం

న్యూఢిల్లీ, జనవరి 1—

వర్షాకాలంలో సాధారణంగా పండించే పెసలను, ఇతర పప్పు ధాన్యాలను ఇప్పుడు వేసవి కాలంలో కూడా విజయవంతంగా పండించవచ్చని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ జరిపిన ప్రయోగాలవల స్పష్టమైంది.

భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ ఈ సందర్భంగా జరిపిన ప్రయోగాలు రైతులకు లాభసాటి మాత్రమే కాక పెసలు, ఇతర పప్పు ధాన్యాలను ప్రధానంగా ఉపయోగించే ప్రజలకు ప్రయోజనకరమైనవి.

పప్పు ధాన్యాల పంటలను మే నెలలో వేసి జూన్ అఖరులో కోసుకోవచ్చు. ఈ పంటలకు రెండు సారులు విరు కలిగే దాలా మంచి దిగుబడి లభిస్తుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు.

పెసలు, ఇతర పప్పుధాన్యాలను సంవత్సరానికి నాలుసార్లు పండించే వాణిజ్య పంటలక్రింద భారతీయవ్యవసాయ పరిశోధనా సంస్థ కొన్ని ప్రయోగాలను జరిపి చూచింది.

ఒకే భూమిలో సాలుకు మూడు ఆహారం పంటలను, ఒక వాణిజ్యం పంటనుర్తి తులపై అదనపుభారాన్ని వేయకుండా విజయవంతంగా పండించవచ్చు.

పెసల తర్వాత మొక్కజొన్న, గోధుమను తగిన ఎరువులతో వేయాలి. తర్వాత ఇతర అవరాలను వేయవచ్చు.

పెసలు, ఇతర అవరాలను ఖరీఫ్ రాబి పంటల మధ్య కాలంలో వేయవచ్చు. కందులు ఇదులు అవసరమనుకుంటే బంగాళాదుంపలను వేయవచ్చు. బంగాళా దుంపలపంట డిసెంబర్ అఖరులో కోతకు వస్తుంది.

కంబోడియా మరొక వియత్నాం కానున్నదా?

హాంకాంగ్, జనవరి 1— కంబోడియా సరిహద్దులనుంచి వియత్నాంగ్ దళాలను తరిమివేసే విషయంలో, ప్రిన్స్ సిహానోక్ కొన్ని వరతులపై అమెరికాకు అనుమతి ప్రకటించడంద్వారా, వాషింగ్టన్‌కు, హానోయికి, వియత్నాంగ్‌కు తీవ్రమైన సంకట పరిస్థితిని తెచ్చిపెట్టడమే గాకుండా, ఇండో - చైనా దేశాలలో అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్ అధికారులనే ఆయన సవాల్ చేసిన పరిస్థితి ఏర్పరచింది.

కంబోడియా సరిహద్దులలో కి పారిపోయి వచ్చి వియత్నాంగ్ దళాలను, లేదా ఉత్తర వియత్నామ్ దళాలను తరిమివేయడానికి అమెరికా పై విధంగా అనుమతి నివ్వగలనని ప్రిన్స్ సిహానోక్ ఇటీవల ఒక అమెరికా ఎత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. అయితే, కమ్యూనిస్టు సేనలను ఈ పథంగా తరుముకొనివచ్చిన అమెరికన్ సేనలు లోపలకు కొద్దిమైళ్ళ మేరకుమాత్రమే ప్రవేశించి, వెంటనే వెనుకకు వైదొలగాలని శ్రీ సిహానోక్ వివరించాడు.

కంబోడియా సరిహద్దులనుంచి వియత్నాంగ్ సేనల తరిమివేతకు అమెరికా నైతికంగా మాత్రమే తాము అనుమతిస్తున్నామని, దక్షిణ వియత్నాం సేనలు అది పరిరక్షించలేదని ప్రిన్స్ సిహానోక్ స్పష్టంచేశారు. అయితే ఈ ప్రతిపాదన ప్రకారం అమెరికా సేనలు కంబోడియా సరిహద్దులలో కొద్దిమైళ్ళ మేరకు మాత్రమేవెళ్ళి వియత్నాంగ్ దళాలను ఏ పథంగా తరమివేయగలన్నది విషమ సమస్యే. వియత్నాంగ్ సేనలు సరిహద్దులలోకి చొచ్చుకుని వచ్చిన తరువాత అవి కంబోడియా భూభాగంలో రహస్య స్థావరాలు ఏర్పరచుకొనవచ్చు.

తరువాత అవి భూటుమాటున అమెరికా దళాలపై దొంగమాటున దాడులు సాగించవచ్చు. ఈ పథంగా జరిగినట్టయితే కంబోడియా కూడా మరొక వియత్నాంగా మారే ప్రమాదమున్నది. హానోయి, కమ్యూనిస్టు చైనాలు కూడా అప్పుడు ప్రత్యక్షంగా రంగంలోకి దిగి అవకాశమున్నది

కలుపడానికి సంతకాలు పడుతుందని అయనఅన్నారు. అయితే కాలాపూర్ చూడటమిక్ ఎవరో స్టేషన్ ద్వారా మహారాష్ట్ర, గుజరాత్ గ్రిడ్స్‌ను సత్వరంగా కలపడానికి ప్రణాళికా సంఘం సుముఖంగా ఉందని అయనన్నారు.

పదేండ్ల అయూబ్ పాలన

మొత్తం పాకిస్తాన్‌లో ఉత్సవాలు

న్యూఢిల్లీ, జనవరి 1— ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ దగ్గర పాలన ఉత్సవాలను మొత్తం పాకిస్తాన్‌లో నేడు ప్రారంభించినట్టు కరాచి రేడియో ప్రకటించింది.

అయూబ్ ప్రభుత్వం గత పదేండ్లలో సాధించిన విజయాలను వివరించే కరపత్రాలను, పుస్తకాలను పాకిస్తాన్ ఏమాన దళ విమానాలు దేశంలోని అన్ని ప్రధాన పట్టణాలపై వెదజల్లాయి. పాకిస్తాన్ సైనిక ప్రచార శాఖ అయూబ్ విజయాలను మనంగా ప్రచారం చేస్తున్నది. ఈ ఉత్సవాలను సంవత్సరమంతా జరుపుతారని తెలుస్తున్నది.

పెద్దఎత్తున అరెస్టులు

కరాచి, జనవరి 1— దేశంలో పంపు వ్యతిరేక శక్తులను పెద్ద ఎత్తున అరెస్టు చేసినట్టు పాకిస్తానీ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఇంకా దర్యాప్తు సాగుతున్నట్టు హోం మంత్రిత్వశాఖ ప్రకటించింది.

బెనారస్ విద్యార్థి నాయకుల అరెస్టు

వారణాసి, జనవరి 2— బెనారస్ యూనివర్సిటీ అవరణలో వున్న విద్యార్థి సంఘ కార్యాలయంనుంచి నిన్నరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత అయిదుగురు విద్యార్థి నాయకులను అరెస్టుచేశారు.

విద్యార్థి నాయకులు తమ యూనియన్ ఆఫీసులో సమావేశమై జనవరి మూడవతేదీన ప్రధాని వ్యతిరేక ప్రదర్శనలు జరపడం గురించి సమాలోచనలు జరుపుతుండగా పోలీసులు ఆఫీసు తలుపులను బద్దల గొట్టి లోపల ప్రవేశించారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద విద్యార్థి నాయకులను అరెస్టు చేశారు.

నిన్న తెల్లవారిజామున ఇద్దరు సంయుక్త సోషలిస్టుపార్టీ కార్యకర్తలను కూడా నిర్బంధించారు.

ప్రపంచ తమిళ మహాసభలకు భారీ సన్నాహాలు

మద్రాసు, జనవరి 2 — అంతర్జాతీయ తమిళ అధ్యయనం ద్వితీయ మహాసభల సందర్భంలో ఏర్పాటు చేయబడిన పదమ్పుల్ పాల్గొనడానికి వచ్చిన ప్రఖ్యాత తమిళ విద్యావేత్తల సాహిత్య ఉపన్యాసాలను ప్రజలు వినడానికి వీలుగా మైక్రోఫోన్లు కొనుగోలుచేసిన బలంద్ గ్రౌండు లో ప్రత్యేకమైన అలంకరణలతో ఒక పెద్ద పెండాల్ ఏర్పరచబడింది.

50 వేల మందికి పైగా ఈ పెండాల్ లో కూర్చోడానికి సౌకర్యం ఉంటుంది. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు ప్రత్యేకంగా వేదికను నిర్మించారు.

విస్తృతంగా అలంకరించబడిన పెండాలకు "పుంపుహార్" అని నామకరణం చేశారు. ప్రాచీన తమిళనాడులో కావేరీనది సంగమస్థానంలో కలిసేచోట ఈ పేరుతో ఒక పెద్ద అంతర్జాతీయ రేవు పట్టణం వుండేది.

తమిళ చరిత్ర ప్రకారం పుంపుహార్ (కావేరి పట్టణం) క్రీస్తుకంటే పూర్వశతాబ్దాలలో వీరనలవడంతో తులతూగుతూ వుండేది. ఈ పెండాల్ నిర్మాణంలో తమిళ గ్రంథాలలో వర్ణించబడిన పెంపుహార్ నగర పౌరాణికాన్ని తలుకురావడానికి ప్రయత్నం జరిగింది.

ఈ సందర్భంలో 400 పేజీలతో కూడిన మూవెరీను ప్రపంచ తమిళ మహాసభల ప్రారంభోత్సవం సందర్భంలో రాష్ట్ర గవర్నర్ ఆవిష్కరిస్తారు.

మూవెరీలో ఒక ప్రకటనకూడా లేకపోవడం దీనిలోవిశేషం దాంలో తమిళభాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సద్విద్యా పద్ధతులను పరించే వ్యాసాలు ఉన్నాయి. వ్యాసరచయితలలో 25 మంది పరదేశాలకు చెందిన తమిళ విద్యావేత్తలు ఉన్నారు.

మూవెరీను ప్రభుత్వ కార్యాలయాలకు విద్యాసంస్థలకు పంపిణీచేయబడుతుంది. దాని మీదవచ్చిన ధనం మదురై, అన్నామలై, మద్రాసు యూనివర్శిటీలలో తదుపరి పరిశోధన కార్యక్రమాన్ని కొనసాగించడానికి వినియోగించబడుతుంది. తిరుక్కురల్ మానవ జీవితపు సిద్ధాంతాలను సమగ్రంగా చిత్రించిన ప్రఖ్యాత గ్రంథం.

ఢిల్లీకి రాష్ట్రపతి ప్రయాణం

కలకత్తా, జనవరి 1— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ కలకత్తాలో రెండు రోజులు గడపి నేడు విమానంలో ఢిల్లీ వెళ్ళారు. పశ్చిమబెంగాల్ గవర్నర్ ధర్మవీర్ ముఖ్యమంత్రి ప్రఫుల్ల చంద్రఘోష్ అయన మంత్రిమండలి సభ్యులు రాష్ట్రపతికి విడ్కోలు చెప్పారు.

మాజీ మంత్రి ప్రొఫెసర్ జోసెఫ్ మందప్పేరీ కేరళ రాష్ట్ర ప్రణాళిక సంఘం సభ్యుడుగా నియమింపబడినట్టు తిరువేంద్రం వార్త.

హానోయ్ ప్రతిపాదన పరిశీలన- అమెరికా ప్రకటన

వాషింగ్టన్, జనవరి 2—

తమ దేశంపై అమెరికా నిర్నిబంధంగా విమాన దాడులను నిలిపివేస్తే శాంతిస్థాపన విషయమై అమెరికాతో చర్చలు జరపగలమన్న ఉత్తరవియత్నాం ప్రతిపాదనను అమెరికా పరిశీలిస్తున్నది.

ఈ విషయాన్ని పరిశీలించగలమని ప్రతినిధి విన్న తెలియజేశారు. అయితే అయన అంతకుమించి వ్యాఖ్యానించలేదు.

అగ్రగణ్యుడు పోప్ పాల్ విజ్ఞప్తి

వాటికన్ సిటీ, జనవరి 2— వియత్నాం యుద్ధానికి స్వస్తి పలికి, మారణహోమాన్ని నివారించడానికి అగ్రరాజ్యాలు తగు కృషి చేయాలని పోప్ పాల్ విన్న విజ్ఞప్తి చేశారు.

ప్రపంచ శాంతి దినోత్సవం సందర్భంలో సెయింట్ పీటర్స్ బసిలికా వద్ద ప్రసంగిస్తూ అయన పై విధంగా అన్నారు.

వియత్నాం యుద్ధ ప్రమాదాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ విషయానికి గౌరవ ప్రదమైన పరిష్కారం కనుగొనడానికి యత్నించాలని అయన అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేశారు.

వియత్నాం యుద్ధం శీఘ్రంగా చక్కబడేలా అంతర్జాతీయ సంస్థలు కూడా ఈ విషయంలో కృషిచేయాలని పోప్ పాల్ సూచించారు.

పోప్ పాల్‌తో చర్చలపై జాన్సన్ ఎవరణ

శాన్ అన్టోనియో, (టెక్సాస్), జనవరి 2— వియత్నాం సమస్యపై పోప్ పాల్‌తో చర్చలలో తమ మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగినట్టు వచ్చిన వార్తలను ప్రెసిడెంట్ జాన్సన్ ఖండించారు.

ఈ విషయమై "న్యూస్‌వీక్ మాగజైన్" ప్రచురించిన వార్త తనకు ఆశ్చర్యం కలిగించినదని అయన అన్నారు.

హానోయ్‌కి వాటికన్ శాంతి ప్రతినిధి వర్గాన్ని పంపే సమస్య ప్రస్తావనకు రాలేదని జాన్సన్ ఒక పత్రికాగోష్ఠిలో తెలియచేశారు.

ఈ ఏడాది వియత్నాంలో శాంతి వెలకొనగలదని ఆశిస్తున్నారా అని ప్రశ్నించగా "ఈ ఏడాది శాంతిసాధనపై పురోగమించగలదని ఆశిస్తున్నాము అని అయన చెప్పారు.

దక్షిణ వియత్నాంలో తాము సైనిక విజయాలు సాధించగలమన్న విషయం శత్రువుకు తెలుసునని జాన్సన్ చెప్పారు.

బ్రెజ్నెవ్ విమర్శ

బుడాపెస్టు, జనవరి 2— వియత్నాంలో ఏ రూపంలో యుద్ధం సరణ జరిగినా వియత్నాంలో ఒకమేరకు అమెరికా తప్పించుకొనలేదని బోహెమియన్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బ్రెజ్నెవ్ వ్యక్తం చేశారు.

(మిగతా 4 వ పేజీలో)

మార్క్సిస్టు పార్టీని నిషేధించవచ్చునట

శ్రీ సుందరయ్య హెచ్చరిక

కొచ్చిన్, జనవరి 2— పార్లమెంటు ఆమోదించిన చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక బిలును మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీని నిషేధించి, శ్రీ నంబూద్రిపాడ్ నాయకత్వాన వున్న మంత్రివర్గాన్ని కూలద్రోయడానికి ఉపయోగించడంలో కేంద్రం కనీ కాంగ్రెసు ప్రతిపక్షం పెనుకాడబోదని అఖిలభారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య హెచ్చరించాడు.

అయితే కేరళ ప్రజలు ప్రత్యేకించి, ఆకలి మంటగిగి, కమ్యూనిస్టులకు ఓటేశారని మంత్రివర్గాన్ని తొలగించడాన్ని సహించబోమని అయన అన్నారు.

ప్రజల ప్రజాస్వామిక హక్కుల రక్షణకు, ప్రజాస్వామిక ప్రభుత్వస్థాపన నిమిత్తం కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు కొనిపోవడానికి కృతనిశ్చయంతో పోరాడాలని అయన అన్నారు.

రెడ్ షర్ట్ వలంటీర్స్ దళం, పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సుందరయ్య పై విధంగా చెప్పారు.

బెంగాల్ సమస్యకు చట్టబద్ధమైన పరిష్కారం

కేంద్రం అన్వేషిస్తున్నందున రాష్ట్రపతి పాలన ప్రశ్న లేదని అధికార వర్గాల వెల్లడి

చిక్కులు తొలగినవెంటనే ఘోష్ మంత్రివర్గంలో పాల్గొనవలసిందిగా రాష్ట్రకాంగ్రెసుకు అధిష్ఠానవర్గం సూచించేఅవకాశం

న్యూఢిల్లీ, జనవరి 2—

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ స్పీకర్ చర్య వల ఏర్పడిన పరిస్థితులకు రాజ్యాంగ బద్ధమైన పరిష్కార మార్గం కనుగొనడానికి కేంద్రం ఇంకా ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నదని ఇటువంటి స్థితిలో అక్కడ రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలనే ఆలోచన దానికి ఎంతమాత్రం లేదని నే దిక్కడి అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

ఘోష్ మంత్రివర్గం అసెంబ్లీ విశ్వాసాన్ని చూరగొనడానికి వీలుగా పశ్చిమ బెంగాల్ గవర్నర్ దానిని సమావేశ పరచడానికి అధికార వర్గాలవారు సుముఖంగా వున్నారు. రాష్ట్ర అసెంబ్లీని తిరిగి సమావేశ పరచడానికి ప్రజంట అమోదిస్తుందో లేదో చూడడానికి ఈ విధంగా దానికి మరొక అవకాశంకల్పించ బడుతుంది

ఒకవేళ ఇది సాధ్య పడకపోతే కేంద్ర ప్రభుత్వం వార్తమోజు జోక్యాన్ని కోరి రాష్ట్ర అసెంబ్లీ యథా ప్రకారం కార్యక్రమాలను కొనసాగించే ఏర్పాటు చేయవచ్చు

రాజ్యాంగ సంబంధమైన చిక్కులు తొలగిపోగానే ఘోష్ మంత్రివర్గంలో చేరవలసిందిగా పశ్చిమ బెంగాల్ కాంగ్రెసుకు అధిష్ఠానవర్గం కోరవచ్చునని తెలుస్తున్నది

రాష్ట్ర అసెంబ్లీలో ఘోష్ మంత్రి వర్గానికి విశ్వసనీయమైన మెజారిటీవున్న ప్రస్తుత సమయంలో రాష్ట్రపతిపాలన ప్రశ్న పెట్టడం అనావశ్యకమని ఈ వర్గాల వారు భావిస్తున్నారు.

ఆటువంటివర్య యునైటెడ్ ప్రంటు దైర్యస్థయిర్యాలను పెంపొందించడమేగాక మధ్యంతర ఎన్నికలలో దానికి ఎక్కువ విజయావకాశాలు చేకూర్చగలదని వారు భావిస్తున్నారు.

అభిజ్ఞవర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్నిబట్టి పశ్చిమ బెంగాల్ కాంగ్రెసులోని రెండు వర్గాలమధ్య (అతుల్య ఘోష్ వర్గం, పి. సి. సేన్ వర్గం) సుహృద్భావ సంబంధాలు ఏర్పడాయని, ఘోష్ మంత్రి వర్గంలో పాల్గొనే విషయంలో వారి మధ్య ఎటువంటి లేదా ప్రాయంలేదని తెలుస్తున్నది

గూడ్సుబండి ప్రమాదం

ఇంజన్ డ్రైవర్, అసిస్టెంట్ దుర్మరణం

హైదరాబాద్, జనవరి 2— విజయవాడ మధ్య రైల్వేలో వనపర్తి-వాడి ప్రాంతంలో సెక్షన్‌లో వాడిపైపు ఎడుతున్న ఒక గూడ్సు బండి తిలతి ఇంజన్ వర్క్ నేటి ఉదయం ఎమర్జెన్సీ బ్రేకు కాగా, డీజిల్ ఇంజన్ డ్రైవర్, అతని అసిస్టెంటి దుర్మరణం పాలయ్యారు.

డీజిల్ ఇంజను, దాని తర్వాత వ్యాగన్ పట్టాలు తప్పి నట్టు. 20 వ్యాగన్లు తలక్రిందులైనట్టు రైల్వే ప్రజాసంబంధాల అధికారి ఒక పత్రిక కాగితంలో తెలియజేశారు.

సరాసరి లక్ష్యాకాళోలను అంతరాయం ఏర్పడింది. రాకపోకల పునరుద్ధరణ కృషి కొనసాగుతున్నదని అయన పేర్కొన్నారు.

"ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానానికి స్వస్తిజరగలేదు"

ప్రణాళికా సంఘం సభ్యుడు వెంకటాటామన్ స్పష్టీకరణ

బెంగుళూరు, జనవరి 2— నాల్గవ ప్రణాళిక అవరణలో పెరుగుతున్నప్పటికీ ఇండియాలో ప్రణాళికా వ్యవస్థకు స్వస్తి జరగలేదని ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ ఆర్. వెంకటాటామన్ నే దిక్కడ అన్నారు.

నే దిక్కడ విలేకరులతో మాట్లాడుతూ నాల్గవ ప్రణాళిక అమలు జరగక పోయినప్పటికి పెట్టుబడులు కొనసాగుతూనే ఉన్నాయని అయన అన్నారు. గత మూడు సంవత్సరాలలో వ్యవసాయరంగాన్ని తప్పించి పెట్టుబడులు అంతకు పూర్వం ప్రణాళికలలో మొదటి మూడు సంవత్సరాల కంటే ఎక్కువగా ఉన్నాయని అయన అన్నారు.

ఉద్యోగాల్లో రంగంలో కూడా పెట్టుబడులు పెరిగాయని అయన అన్నారు. కాని వారి శ్రామిక రంగంలోను, సాంఘిక సేవా రంగాలలోను వనరులు తక్కువగా ఉండడంవల్ల పెట్టుబడులు తగ్గాయని అయన అన్నారు.

ప్రణాళికలు ప్రారంభించిన దగ్గరనుంచి సాధించిన అభివృద్ధిని పరిశీలనలో తీసుకుంటే ఆ మూడు సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి కూడా తక్కువ ఏమీ లేదని అయన అన్నారు. ప్రస్తుతం దేశంలో సుమారు 60 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతున్నదని, 10 సంవత్సరాల క్రితం ఈ రంగంలో దాదాపు శూన్యత ఉండేదని అయన అన్నారు. ఎమెలు 1.3 కోట్ల టన్నులకు పెరిగిందని, ప్రస్తుతం నిర్మాణంలో వున్న ఎమెంటు ఫ్యాక్టరీలన్నీ తయారైతే 1.6 కోట్లనుండి 1.7 కోట్ల టన్నుల మేరకు అది అభివృద్ధి చెందగలదని అయన అన్నారు. ఉద్యోగాలు కూడా అభివృద్ధిని సాధించాయని శ్రీ వెంకటాటామన్ అన్నారు.

బ్రెజ్నెవ్ ఆరబ్ రిపబ్లిక్ పర్యటన వాయిదా

కయిరో, జనవరి 2— సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రెజ్నెవ్ ఆరబ్ రిపబ్లిక్ పర్యటన వాయిదా పడినట్టు "ఎల్ అహ్రామ్" పత్రిక విన్నవించింది. అందులు కార్యక్రమం ప్రకారం అయిన ఏప్రిల్ రేడీన ఇక్కడకు రావలసివుంది.

కమ్యూనిస్టు పార్టీ ప్రధాన సమావేశ

ప్రధాని ఇందిరతో మిచిగన్ గవర్నర్ జార్జి రోమ్నీ భేటీ

ఇండియాకు అమెరికా సహాయం, అంతర్జాతీయ సమస్యలపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 2—ప్రస్తుతం ఇండియాను సందర్శించడానికి ఇక్కడికి వచ్చిన మిచిగన్ (అమెరికా) గవర్నర్ జార్జి రోమ్నీ నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని సంప్రతింపులు జరిపారు.

తరువాత పత్రికలవారితో మాట్లాడుతూ తాను శ్రీమతి గాంధీతో 40 నిమిషాలపాటు జరిపిన సంభాషణ అత్యంత కుతూహల కరమైనదనని గవర్నర్ రోమ్నీ అన్నారు. ఇండియాకు అమెరికా ఆర్థిక సహాయం, ఇండియాకు ఆర్థికాభివృద్ధి, విదేశ సహాయం తమ సంభాషణలలో చర్చకు వచ్చినట్టు అయన చెప్పారు.

ఈ సందర్భంలో ఉభయ దేశాలకు సంబంధించిన కొన్ని అంతర్జాతీయ సమస్యలను కూడా తాను ప్రధానితో చర్చించినట్టు మిచిగన్ గవర్నర్ అన్నారు.

ట్రాన్సిస్టరు ఉచితంగా పొందండి.
ఫిలిప్స్ జపాన్ మోడల్ ఆలివర్ ట్రాన్సిస్టరుకు 10 అర్డర్లు బుక్ చేయుట ద్వారా ఒక ట్రాన్సిస్టరు ఉచితంగా పొందండి. కాంపిల్ మరియు వివరణలకు వ్రాయండి.
(WAJ-66), P.Box 1322, DELHI-6.

CROWN®
టైలర్స్ టేప్
కొలతలు, 60" పొడవు
ఇండియాకు సోల్ ఏజంట్లు:
గోపాల్ దాస్ చెల్లారామ్,
247 మస్జిద్ బందర్ రోడ్డు,
బొంబాయి-3 / బి.ఆర్.

అస్సాంలో నివసించే పాకిస్తాన్ జాతీయులు

పౌరసత్వం ప్రదానానికి సమయం అసన్నం కాలేదని ముఖ్యమంత్రి చాలిహా స్పష్టీకరణ

విద్రోహుల బారినుంచి రక్షణకు మిజో జిల్లాలోని ఫకమా లెగవారికి ఆయుధాలు సరఫరా చేస్తామని వివరణ

గౌహతి, జనవరి 2 —

గత అయిదు సంవత్సరాలుగా అస్సాంలో ఉంటున్న పాకిస్తాన్ జాతీయులకు ఇండియా పౌరసత్వం ప్రదానం చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం చేసిన సూచన తమకు సమ్మతం కాదని కేంద్రానికి తెలియజేసినట్టు అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న ఇక్కడ పత్రికలవారికి చెప్పారు.

భారతీయులు కాని కొందరిని కరుణించి అస్సాంలో ఉండడానికి అనుమతించినట్టు శ్రీ చాలిహా చెప్పారు. వారి వివరాలన్ని శాశ్వతం చేయడంగాని లేక వారికి పౌరసత్వ హక్కులను ప్రదానం చేయడానికి గాని ఇంకా సమయం రాలేదని తాను భావించుచున్నట్టు శ్రీ చాలిహా అన్నారు. అందుచేత యథాస్థితి కొనసాగడమే మంచిదని అయిన అన్నారు.

అస్సాంకు ప్రమాదం ఏర్పడినట్టు ముఖ్యమంత్రి చేసిన సూచనను పురస్కరించుకొని అక్కడి రక్షణ ఏర్పాట్లు కట్టుదిట్టం చేసినట్టు కేంద్ర హోం మంత్రి చేసిన ప్రకటనపై వాఖ్యానించ వలసిందిగా చెయబడిన అభ్యర్థనకు సమాధానంగా అస్సాంపై పాకిస్తానీకు అధికారమున్నట్టు పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి చేసిన ఒక ప్రకటన దృష్ట్యా ఈ చర్యలు తీసుకి బడ్డాయని అయిన అన్నారు.

పాకిస్తాన్ నుంచి ఇండియాకు అక్రమంగా వచ్చినవారిపట్ల సమగ్రమైన చర్యలు తీసుకున్నట్టు అయిన అన్నారు. ఇంకా తీసుకోవలసిన చర్యలు ఏమైనా ఉంటే అవి పాకిస్తాన్ అనుసరించే ఎత్తుగడల మీద ఆధారపడి ఉంటాయని శ్రీ చాలిహా అన్నారు.

మిజో జిల్లా పరిస్థితికి సంబంధించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా వచ్చే వర్షాకాలంలోపల అక్కడి మామూలు పరిస్థితులు ఏర్పడగలవని ఆశించబడుతున్నట్టు అయిన అన్నారు.

మామూలు పరిస్థితులు ఏర్పడిన అనంతరంకూడ పరిష్కరించ వలసిన సమస్యలు కొన్ని ఉంటాయని అయిన అన్నారు. ఇందిపోట్ల గ్రామారే తిరుగుబాటు దారులనుంచి ప్రజలకు రక్షణ ఇవ్వవలసి ఉంటుందని అయిన అన్నారు.

భిన్నాభిప్రాయాలు మాడుమూల ప్రాంతాలనుకూడా గాలించుచున్నందున విద్రోహులతో వారికి జరిగే సంఘర్షణలసంఖ్య పెరిగిందని అయిన అన్నారు.

స్థానిక మిజోలకు ఆయుధాలు ఇచ్చే ముందు అవి విద్రోహుల చేతిలో పడకుండా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకో బడ్డాయని అయిన అన్నారు. మిజో హిల్స్‌లో పాకిస్తాన్ సరిహద్దులో నివసించే ఫకమా లెగవారికి ఆయుధాలు ఇవ్వడం జరుగుతుందని అయిన అన్నారు. తిరుగుబాటుదారులు వీరిని బాగా బాధ పెడుతున్నారని అయిన అన్నారు.

రాజస్థాన్ రైఫిల్స్ 150 వ వార్షికోత్సవం

జోధ్‌పూర్, జనవరి 2—రాజస్థాన్‌లోని ఒక అతిక్రమప్రదేశంలో రాజపుటానా రైఫిల్స్ మూడవ బెటాలియన్‌కు చెందిన 400 మంది సైనికులు బెటాలియన్ 150వ వార్షికోత్సవం జరిపారు. ఈ సందర్భంలో ప్రహ్మాండమైన విన్యాసకార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ శ్యామసుందరి విన్యాసాన్ని పరిశీలించి గౌరవాభివందనం స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి అనేక మంది రిటైర్డ్ ఆఫీసర్లు, మాజీ సైనికులు హాజరయ్యారు. వారిలో బ్రిగేడియర్ డి. హెచ్. ప్రెండర్ గాస్ కూడా వున్నారు. ప్రెండర్ గాను రెండవ ప్రపంచ సంగ్రామంలో 1945 బర్మా యుద్ధంలో ఈ బెటాలియన్‌కు నాయకత్వం వహించారు.

1818 జనవరి ఒకటవ తేదీన జోధ్‌పూర్‌లో రాజపుటానా రైఫిల్స్ మూడవ బెటాలియన్‌ను నెలకొల్పారు. అప్పుడు దీనికి సెకండ్ బాంబే నేటివ్ ఇన్ ఫెంట్రీ అని నామకరణం చేశారు. 1949లో భారత సైన్యాన్ని పునర్వ్యవస్థీకరించేవరకు దానికి అనేక పేర్లు మారాయి. 1921 నుంచి దీనిని రాజస్థాన్ రైఫిల్స్ అని పిలుస్తున్నారు.

జోర్డాన్ నదివద్ద సంఘర్షణ

ఆరుగురు మరణించినట్టు అమ్మాన్‌లో ప్రకటన

అమ్మాన్, జనవరి 2 — ఒక కొండి శీకుల శిబిరంపై నిన్న జరిగిన సంఘర్షణలో ఒక పసిపాపతోసహా ఆరుగురు మరణించినట్టు నిన్న ఇక్కడ సైనిక ప్రతినిధి తెలియజేశారు.

జోర్డాన్ నది పశ్చిమ ఒడ్డునుంచి ఈ శిబిరంపై కాల్పులు జరిగినట్టు అయిన వివరించారు.

డామియా వంతెనకు ఉత్తరంగా 15 మైళ్ళ దూరంలో జోర్డాన్‌నది తూర్పు ఒడ్డున వున్న ఈ కొండశీకుల శిబిరంపై బాంబులు పడినట్లు సైనిక ప్రతినిధి తెలియజేశారు.

అయితే జోర్డాన్ సేనలు ఎదురు కాల్పులు జరిపినదీ లేనిదీ తెలియలేదు.

ఇజ్రాయెల్ ప్రకటన

జోర్డాన్ నది తూర్పు ఒడ్డు నుంచి నిన్న ఉదయం ఎనిమిది గంటలకు ఎట్టి కారణం లేకుండానే మరణపాశాలతో కాల్పులు జరిగినట్టు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి తెలియజేశారు.

దానిపై ఇజ్రాయెల్ సైనికులు ఎదురు కాల్పులు జరిపారని ఆ ప్రతినిధి వెల్లడించారు.

ఈ కాల్పులు నిన్న ఉదయం 12 గంటల వరకుజరిగినవని, ఇజ్రాయెల్‌కు ఎట్టి నష్టాలు సంభవించలేదని అయిన వివరించారు.

పశ్చిమ యూరప్, దక్షిణాఫ్రికాలలో పెట్టుబడులపై నిషేధం

డాలర్ విలువ కాపాడడానికి అమెరికా చర్య

యూరోపియన్ దేశాలకు యాత్రలను కూడా తగ్గించుకోవాలని ప్రెసిడెంట్ జాన్సన్ విజ్ఞప్తి

కాన్ అంటోనియో (టెక్సాస్), జనవరి 1—

పశ్చిమ యూరప్, దక్షిణాఫ్రికాలలో అమెరికా పెట్టుబడులను ప్రెసిడెంట్ జాన్సన్ నిషేధించారు. రానున్న రెండేళ్ళలో అమెరికన్ యాత్రికులు పశ్చిమ యూరోపియన్ దేశాలు వెళ్ళరాదని కూడా అయిన విజ్ఞప్తి చేశారు

అమెరికా కరెన్సీ విదేశాలకు పోకుండా అరికట్టడానికి ఈ చర్యలు తీసుకొంటున్నట్టు జాన్సన్ తెలియజేశారు.

పశ్చిమ యూరప్, దక్షిణాఫ్రికాలలో పెట్టుబడులను పూర్తిగా నిషేధించినట్టుకెనెడా, ఆస్ట్రేలియాలలో అమెరికా పెట్టుబడులు 1965-66 పెట్టుబడులలో సూచికి 65 వంతుల వరకు అనుమతింపగలమని జాన్సన్ తెలియజేశారు.

డాలర్‌ను పటిష్ఠం చేయడానికి అయిన ఈ ఆంక్షలు విధించారు. రక్షణ, విదేశాంగ శాఖల వ్యయం లో కూడా కోత విధించారు.

యూరోపియన్ దేశాలకు అమెరికా ఎగుమతులను పెంచడానికి అయిన కొత్త ఉద్యమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంలో విదేశాంగశాఖ ఉప మంత్రి డీకోలస్ కట్జెన్‌బాస్‌ను యూరప్ పంపాలని కూడా నిర్ణయించారు.

ఈ వర లవల్ల ఈ ఏడాది చెల్లింపులలో లక్ష 850 కోట్ల డాలర్ల నుంచి మూడు వందల కోట్ల డాలర్లకు తగ్గగలదని జాన్సన్ పేర్కొన్నారు.

దీనివల్ల డాలరుపట్ల దేశంలోను, విదేశాలలో కూడా విశ్వాసం పటిష్ఠం కాగలదని అయిన వివరించారు.

విదేశాలతో వ్యాపారం చేస్తున్న అమెరికన్‌ల లాభాలను స్వదేశం తీసుకొని రావడానికి అవసరమైన శాసనాలను రూపొందించే విషయమై కాంగ్రెస్‌తో చర్చించవలసిందిగా ఆర్థిక శాఖను కోరినట్టు అయిన చెప్పారు.

పశ్చిమ యూరోపియన్ దేశాలలో పెట్టుబడులపై ఆంక్షలు విధించినందువల్ల నూతన కోట్ల మేరకు పొదుపు జరుగుతుంది.

అయితే, అభివృద్ధిచెందుతున్న దేశాలలో అమెరికా పెట్టుబడులు మామూలుగానే కొనసాగుతాయి, కాబట్టి పొదుపు పెరగవచ్చునని కూడా జాన్సన్ చెప్పారు.

నూనెమతి పెట్రోలు శుద్ధి కర్మాగారం విస్తరణ

కేంద్రం సమ్మతించినట్టు అస్సాం ముఖ్యమంత్రి వెల్లడి

గౌహతి, జనవరి 2—అస్సాంలోని నూనెమతి ప్రభుత్వ పెట్రోలు శుద్ధి కర్మాగారాన్ని విస్తరించడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించిందని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా నిన్న ఇక్కడ ప్రకటించారు.

దశలో ప్రప్రథమంగా ప్రభుత్వ యాజమాన్యంలో 1962 లో నెలకొల్పబడిన నూనెమతి పెట్రోలు శుద్ధి కర్మాగారం ఆరవ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా మాట్లాడుతూ శ్రీ చాలిహా పై విషయాన్ని వెల్లడించారు.

ప్రారంభంలో కంపెనీ జనరల్ మేనేజర్ జేజరీ జనరల్ దాండ ఎస్. దాస్ మాట్లాడుతూ నూనెమతి ఉత్పాదకత కిరోసిన్ నుంచి లక్షిత ఉత్పత్తులనుంచి ఎనిమిది లక్షల టన్నులకు పెంచడానికి ఏర్పాటు జరిగినట్టు చెప్పారు. దీనికి అయ్యే అదనపు వ్యయాన్ని ఈ పరిశ్రమను అయ్యే 18 కోట్ల వ్యయంలో కొంత పొదుపుచేసి గట్టుకోవడం జరుగుతుందని అయిన అన్నారు.

అస్సాం ఉత్తరప్రాంతంలో కొత్తగా కనుగొనబడిన క్రూడ్ అయిలను శుద్ధిచేయడానికి రాష్ట్రంలో మరొక కర్మాగారాన్ని నెలకొల్పవలసిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని వత్తిడి చేస్తున్నదని అయిన వివరించారు. ఈ ప్రాంతానికి ఇది ఎంతో దూరంగా ఉన్నందున కేంద్రం అందుకు సిద్ధం లేదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్రంలో పెట్రో కెమికల్ పరిశ్రమను త్వరలో నెలకొల్పడం జరుగుతుందని శ్రీ చాలిహా ఆశాభావం వెలిబుచ్చారు.

వివేకానంద రాక్ మెమోరియల్ ప్రాజెక్టు

కలకత్తా, జనవరి 2—కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ ప్రాజెక్టు నిర్మాణానికై మధ్యప్రదేశ్ ప్రభుత్వం లక్ష రూపాయల చొప్పున ఇచ్చిందని ప్రకటించడానికి సంతోషిస్తున్నానని అఖిలభారత అరణ్యశాఖ కమిటీ కార్యదర్శి శ్రీ ఏకనాథ్ రాందె పేర్కొన్నారు.

దు 50 లక్షల పథకాలను పనులు చేయాలని కమిటీ ధ్యేయంలో ఇప్పటికే దు 25 లక్షలు వసూలయినాయని అయిన వివరించారు. ఎస్సీమ బెంగాల్, మైసూరు, మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్ లు ఒక్కొక్కటి లక్షరూపాయలుగా, ఉత్తర ప్రదేశ్ దు 1.5 లక్షల పథకాలు మిచ్చినట్టు అయిన వివరించారు.

మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, పంజాబ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్‌లలో విశాల వనరులకు పథకాలు రూపొందుతున్నవని కూడా అయిన అన్నారు.

తంతి, తపాలా శాఖ

1963-69 సంవత్సరములకు అసిస్టెంటు యంజనీరు బి/సి. పర్సిల్. టెలిగ్రాఫ్, స్టోరు డిపో. సికిందరాబాదు. 25 కు మోటారు లారీలు/బండ్లపై టెలిగ్రాఫ్ స్టోర్సు రవాణాకు భారత రాష్ట్రపతి తరుపున 15-1-68 వరకు టెండర్లు కోరబడుచున్నవి.

ఆఫీసు పనిచేయు రోజు ఎనిమిదిగంటలలో దూ. 1/- గడు రూపాయల చెల్లించి తర్జుమాలు యంజనీరు బి/సి. పర్సిల్ టెలిగ్రాఫ్ స్టోరుడిపో, సికిందరాబాద్-25 నుండి షరతులు మరియు నిబంధనలు మరియు పారములు పొందవచ్చును.

davp - 710 (437) 67.

కొత్త ఏజంట్లు

"ఆంధ్రజ్యోతి" దినపత్రిక, వారపత్రికలను వారిస్వంత బాధ్యతపై విక్రయించుటకు 1.1.68 నుండి ఏజంట్లుగా ఈ క్రిందివారిని నియమించడమైనది.

1) టి. శ్యామకుమార్,
చీరాల — గుంటూరు జిల్లా.
2) కె. వి. కోటేశ్వరరావు,
బాపట్ల — గుంటూరుజిల్లా.
3) యు. వెంకటరామయ్య,
కోలవెన్ను — కృష్ణాజిల్లా.
4) వి సత్యనారాయణరాజు,
గిణివరం — పశ్చిమగో॥ జిల్లా.

సర్క్యులేషన్ మేనేజరు,
"ఆంధ్రజ్యోతి", విజయవాడ-2.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

నేను 12.11.1967 తేదీన కోటబొమ్మాళి నుండి శ్రీకాకుళం జిల్లా ప్రయాణము చేయుచుండగా నాకాలుకు లాక్షాణీణ సర్టిఫికెట్లు, S S L C సర్టిఫికెట్లు మరియు పంచాయితీ ట్రయినింగు సర్టిఫికెట్లు గల సంచి పోయినది. గనుక దొరికినవారు వాటిని నాకు అందజేసినయెడల తగినపారితోషికము ఇవ్వగలను.

సర్టిఫికెట్ల వివరము:
1) భాషాప్రవీణ నెం. 379/ మార్చి 1951.
2) S S L C సర్టిఫికెట్ నెం. 4337/ మార్చి '56. 3) పంచాయితీ ట్రయినింగు సర్టిఫికెట్టు నెం. 6/ డిశంబరు '56. ఇట్లు,
తిరుమల పిడిగిటి సర్వేశ్వరావ్యులు,
(గ్రేడ్ I తెలుగు పండిట్,
ఎరిమిత్ హైస్కూలు,
కోటబొమ్మాళి, (శ్రీకాకుళం జిల్లా).

తంతి తపాలా శాఖ : ఆంధ్ర సర్కిల్

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలను మినహాయించి ఆంధ్ర సర్కిల్‌లో టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగాలను దరఖాస్తులు కొరబడుతున్నవి. (స్త్రీలు అర్హులు, ఉద్యోగాలు శాశ్వతమే కాని శాశ్వితమయ్యే అవకాశాలు లేక నిరవధికంగా కొనసాగించబడే అవకాశాలు వున్నవి.

వేతనం: రు. 110-4-150-5-175-ఇబి-6-205-ఇబి-7-240 ప్రభుత్వ రేట్లతో మామూలు అలవెన్సులు అదనము.

విద్యార్హతలు: మెట్రిక్యులేషన్ లేదా కాలేజీ కోర్సు లేక రాష్ట్ర ప్రభుత్వంలో క్లరికల్ సర్వీసుకు సాయుధ్యంతో యూనివర్సిటీ లేక ఏ రాష్ట్రంలో నయినా బోరుచే ఇంగ్లీషు ఒక సబ్జెక్టుగా దానికి సమానమయిన పరీక్ష. అరవ ఫారం లేక హయ్యర్ సెకండరి మరి ఎర్పస్ స్కూల్ 11 వ తరగతిలో కృతార్థులయిన అభ్యర్థులు అంగీకరించబడరు.

కావలసిన అదనపు అర్హతలు: (ఎ) ఎటువంటి పొదరక్షలు లేకుండా కనీస ఎత్తు 1.45 మీటర్లు (బి) రంగులు గుర్తించే శక్తి (సి) మంచి శరీర దార్ఢ్యం (డి) శ్రవణశక్తి (ఇ) స్పష్టమయిన మరియు మంచి ధ్వని (ఎఫ్) ఇంగ్లీషు మరియు స్థానిక భాషలలో ధారాళంగా సంభాషించగలిగిన సామర్థ్యం.

వయస్సు: 1.1.67 వ తేదీ నాటికి అభ్యర్థికి 18 సంవత్సరాలు వచ్చి యుండవలెను. కాని 23 సంవత్సరాలుండరాదు. షెడ్యూల్డు కులాలు లేక షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు అయిదు సంవత్సరాల గరిష్ఠ వయోపరిమితి సడలింపబడును. వృత్తుల కోల్పోయిన స్వర్గికోద్యోగులు, బ్యాక్ వర్గాలకు చెందిన ఇతర కాటగిరీల విషయంలో కూడా కొంత వయస్సు సడలింపు అంగీకరించబడును. (దరఖాస్తుఫారంతో ఇవ్వబడిన సూచనలలో వివరాలు లభ్యమవుతాయి.) అభ్యర్థులకు ఇంటర్వ్యూస్‌తో పాటు దరఖాస్తు ఫారాలను డి పి ఒ, హైదరాబాద్, అన్ని హెడ్ పోస్టాఫీసులు, డివిజనల్ సబ్ పోస్టాఫీసులు మరియు ఆంధ్ర సర్కిల్‌లో అన్ని టెలిఫోన్ ఎక్స్ఛేంజీల నుంచి 27.1.68వ తేదీ వరకు ఉచితంగా పొందవచ్చును.

కావలసిన డాక్యుమెంటరీ రూపంలో పూరించిన దరఖాస్తు ఫారాన్ని పోస్టుమాస్టర్ జనరల్ ఆంధ్ర సర్కిల్ హైదరాబాద్-1 కార్యాలయానికి 30-1-68 వ తేదీకి చేరునట్లుగా సబ్‌మిట్ చేయవలెను.

పోస్టల్ లేదా యూనివర్సిటీ లేక బోర్డు నిర్వహించిన సమాన మయిన పరీక్షలో పొందిన మార్కుల శాతంపైనను, ఉన్నత విద్యార్థులకు, స్పోర్ట్సుకు, బోనస్ మార్కులు, మౌఖిక పరీక్షలో అర్హతకు సంబంధించిన విషయాలపై సెలక్షన్ ఆధారపడివుంటుంది.

దరఖాస్తుదారులలో వారి సెలక్షన్‌కు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు జరపబడవు. ఫలితాలను గురించి ఎన్నికయిన అభ్యర్థులకు మాత్రమే తెలియచేయబడుతుంది.

ఎన్నికయిన అభ్యర్థులు వారి నియామకానికి ముందు నిర్ణయించిన శిక్షణను పొందవలసి వున్నది. ట్రైనింగు మరియు నియామకానికి ముందు సెక్యూరిటీ ఇవ్వవలసివున్నది.

ఖాళీల వివరాలు

సీ. నెం	డివిజన్ పేరు	రిజర్వు చేయబడకుండా లభ్యమయ్యే ఖాళీలు	షెడ్యూల్డు కులాలు	తెగలు	మొత్తం
1.	విశాఖపట్నం ఇంజనీరింగు డివిజన్	20	4	1	25
2.	హైదరాబాద్ ఇంజనీరింగు డివిజన్	11	1	1	13
3	గుంటూరు ఇంజనీరింగు డివిజన్	14	3	1	18
4	కర్నూలు ఇంజనీరింగు డివిజన్	4	2	—	6
5.	విజయవాడ ఇంజనీరింగు డివిజన్	10	2	—	12

davp 710(419)67

ఆకాశవాణి

గురువారం, జనవరి 4

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.01 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారు ధరలు, 6.55 విరామ సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అలూరి వెంకయ్య: నాదస్వరం, 7.30 సంగీతశిక్షణ, 7.45 సుగుణసంగీత్, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 వాణిజ్యప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామలక్ష్మి, బాలవిహార్, 6.30 చిత్రతరంగిణి, 6.35 సంగీతం, 7.00 తెలుగులో వార్తలు, 7.10 సంగీతం, 7.45 రాగరంజని, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 గానసుధ, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాడ వలె, 7.30 సంస్కృత పాఠం, 7.45 సూక్తిముక్తావళి, 7.50 బజారు ధరలు, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రపీపు, 1.50 తెలుగులో వార్తలు, సా॥ 5.55 వాణిజ్యప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం, 6.30 గ్రామలక్ష్మి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాటలు 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన, జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 తమాషాలోరీ: పెండోలిన్, 2.20 వాయకరాట్, 2.50 సుగంధ సంగీత్, 3.15 చిత్రవధ్సే, 3.45 క్విమ్ హువేన్: పారంగి, 10.00 జనగణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం 6.40 ఆంగ్లంలో వార్తలు, 7.10 వాద్య సంగీతం, 8.45 గీతమంజరి, 10.30 మధుర గీతం, 10.35 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.00 కార్మికుల కార్యక్రమం, 1.30 వాద్యగోష్ఠి 1.40 చిత్రతరంగం, సాయంకాలం సంగీతం, 6.15 సంగీతోత్సవం, 7.30 వ్యవసాయదారులకు, 9.00 ఆంగ్లంలో వార్తలు, 12.00 జనగణ మన, ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30-7.40 ఆంగ్లంలో వార్తలు, మద్రాసీ ఎ వలె, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 1.50 తెలుగులో వార్తలు, సా॥ 6.30 మహిళామండలి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 అంజలి, 7.30 చిత్రగానం, 8.45 విరామ సంగీతం, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.35 వాతావరణసూచన, జనగణ మన, ప్రసార సమాప్తి.

బ్రిటన్ నుంచి మరింతగా ఆయుధాల ఖరీదుకు అమెరికా నిర్ణయం

లండన్ జనవరి 2—

అమెరికా నుంచి ఎఫ్-111 ఫైటర్ విమానాలను కొనుగోలు చేయడంవల్ల రెండు దేశాలమధ్య భర్తీ చేయడానికి బ్రిటన్ నుంచి గల ఆయుధాలను కొనుగోలు చేయడానికి అమెరికా నిర్ణయించింది.

ఈ విషయాన్ని బ్రిటిష్ రక్షణమంత్రిత్వశాఖ నేటి రాత్రి ధ్రువీకరించింది.

స్టెర్లింగ్ విలువ తగ్గిన ఫలితంగా ఆయుధాల కొనుగోలుకు అమెరికాకు బ్రిటన్ ఎక్కువ మొత్తం చెల్లించవలసి వస్తున్నదని దీనివల్ల గల లోటును భర్తీచేయడానికి బ్రిటన్‌నుంచి అమెరికా రక్షణశాఖ ఆయుధాల కొనుగోలుకు 72.5 నుంచి 82.5 కోట్ల డాలర్లమేరకు పెంచడానికి నిర్ణయించినదని వచ్చిన వార్తలపై బ్రిటిష్ రక్షణ శాఖ పై విధంగా వివరించింది.

ఈ లోటును చేకూరడంలో ఎట్టి చిక్కు వుండబోదని అనుభవంవల్ల స్పష్టం అయినదని బ్రిటిష్ రక్షణశాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

స్టెరింగ్ విలువను తగ్గించిన ఫలితంగా బ్రిటన్ తీసుకొంటున్న పొదుపుచర్యల కారణంగా ఎఫ్ 111 కొనుగోలును తగ్గించడానికిగా అవకాశాలను గురించి బ్రిటిష్ ప్రతినిధివర్గం అమెరికా రక్షణశాఖాధికారులతో జరుపుతున్న చర్చలలో అమెరికాపై ప్రతిపాదన చేసింది.

ఎఫ్-111, ఎఫ్-4 ఫాంటమ్ యుద్ధవిమానాలు సి-130 రవాణా విమానాల కొనుగోలుకు సంబంధించిన ఒప్పందాన్ని సమీక్షించడానికి అయిదుగురు సభ్యుల బ్రిటిష్ ప్రతినిధివర్గం వాషింగ్టన్ వెళ్ళింది.

వ్యవసాయోత్పత్తుల దిగుమతి సుంకాల తగ్గింపు

అమెరికా, మరికొన్ని రాజ్యాల నిర్ణయం

జనీవా, జనవరి 2—పెక్కు వ్యవసాయోత్పత్తులపై దిగుమతి సుంకాలను తగ్గించడానికి అమెరికా, మరికొన్ని పశ్చిమ దేశాలు నిన్న నిర్ణయించినవి.

కడచిన సంవత్సరం దిగుమతి సుంకాలపై 46 రాష్ట్రాలు ఇక్కడ కుదుర్చుకున్న ఒప్పందంలో భాగంగా ఈ నిర్ణయం గైకొన్నారు.

వ్యవసాయోత్పత్తులు, తయారైన వస్తువులపై దిగుమతి సుంకాలతగ్గింపులకు అంగీకరించిన దేశాలలో అమెరికాతో పాటు కెనెడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఆస్ట్రియా, స్విట్జర్లాండ్‌లు కూడా వున్నాయి.

మావో సేటుంగ్

పీకింగ్‌లో బహిరంగ సభకు హాజరైనాడట

హాంకాంగ్, జనవరి 2—కొత్త సంవత్సరం సందర్భంలో పీకింగ్‌లో జరిగిన ఒక బహిరంగ సభకు చైనా కమ్యూనిస్టు వార్తా నాయకుడు మావో హాజరైనారని, ఆయన మంచి ఆరోగ్యంగా వున్నట్టు పీకింగ్ రేడియో తెలియజేసింది.

ఇటీవలనే 74 వ జన్మదినోత్సవం జరుపుకొన్న మావో, తదితర చైనా నాయకులతో పాటు వేదికపైకి వచ్చారు.

మావోతోపాటు వేదికపై రక్షణమంత్రి లిన్‌పియావో, ప్రధాని చౌఎన్‌లై, పాలిట్ బ్యూరో సభ్యుడు కాంగ్‌షెంగ్, ఉపప్రధాని లిపుచున్, సాంస్కృతిక విప్లవం కేంద్ర నాయకులు సభ్యులు చిపెన్‌యు, యావోవెన్ యువన్‌లు కూడా వున్నారు.

విదేశాంగ మంత్రి చెన్ యీ కూడా ఈ సభకు హాజరైనట్టు పీకింగ్ రేడియో వివరించింది.

డాక్టర్ కె. ఎల్. రావు

న్యూఢిల్లీ, జనవరి 2 — కేంద్ర ప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు రేపు "వేద్యం-విద్యుచ్ఛక్తి" అన్న అంశంపై రేడియో ప్రసంగం చేస్తారు.

వియత్నాం యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

కొత్త సంవత్సరం సందర్భంలో బుధవారపు దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వియత్నాం సమస్య పరిష్కారానికి దురాక్రమణకు స్వస్తి చెప్పడం, వియత్నాంనుంచి దురాక్రమణదారు వైదొలగడం, వియత్నాం ప్రజల హక్కులను కాపాడడం ఒక్కటే పరిష్కారమార్గమని స్పష్టం చేశారు. ఈ విషయంలో కొరియన్ యుద్ధ ఉత్తర వియత్నాంపై అమెరికా విరుచుకుపడడం సమస్యదాడులనువిలిపివేయాలని ప్రెసిడెంట్ స్పష్టం చేశారు.

సోవియట్ ప్రధానితో విల్సన్ చర్చించే సూచన

లండన్, జనవరి 2— ఈ నెలాఖరులో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ మాస్కోలో సోవియట్ ప్రధాని కోసిగిన్‌ను కలుసుకొన్నప్పుడు వియత్నాంలో శాంతి స్థాపన విషయాన్ని చర్చలు జరపగలరని అనుకుంటున్నారు.

ప్రధానిగా విల్సన్ మాస్కో వెళ్ళడం ఇది మూడవసారి కాగలదు. విల్సన్ మాస్కో పర్యటనను గురించి త్వరలో ప్రకటించగలరని అనుకుంటున్నారు.

దక్షిణవియత్నాంలో ఉగాదినాడు కూడా పోరాటం

60 మంది గెరిల్లాలు, 28 మంది మెరైన్స్ మృతి

సియోల్ (దక్షిణ వియత్నాం) జనవరి 2— ఉగాదినాడు కూడా దక్షిణవియత్నాంలో యుద్ధ పరిమాణ జరగలేదు. ఉగాదినాడు ఉదయం రెండు వైపుల మధ్య తీవ్ర పోరాటం జరిగింది.

మెకాంగ్ డెలాలోని డిస్ట్రటువాంగ్ రాష్ట్రంలో వియత్నాంగ్ గెరిల్లాలు ముందుగా దాడిచేస

సమకాలిక సాంఘిక వ్యవస్థలోని గుణదోషాలు

రచనలలో పూర్తిగా ప్రతిఫలించవలెనని అనకాపల్లి సాహితి సమితిలో హితవు

విశాఖ, జనవరి 2—

సమకాలిక సాంఘిక వ్యవస్థలోని గుణదోషాలు ఆధునిక రచనలలో పూర్తిగా ప్రతిఫలించవలెనని మొన్న అనకాపల్లిలో జరిగిన కవితా సమితి 41 వ వార్షికోత్సవంలో పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం హితవు పలికారు.

కవితా సమితి వార్షికోత్సవం అనకాపల్లి శారదా గ్రంథాలయంలో ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసరు శ్రీ అండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షతన జరిగినది. శ్రీ గుర్రం సుబ్బారావు శ్రీ అండవల్లి లక్ష్మీరంజనం, శ్రీ తల్లావఝ్ఝల శివశంకర శాస్త్రిని పరిచయం చేశారు. శ్రీ గ్రంథి కన్నయ్యపంతులు శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ పురిపండా అప్పలస్వామిని పరిచయం చేశారు. కవితాసమితి కార్యదర్శి శ్రీ గంటి శ్రీరామమూర్తి వార్షిక నివేదికను చదివారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం వక్తను ప్రారంభిస్తూ, రచయితలు చొక్కధరలో తక్కువని రచనలు ముద్రించి ప్రజలకు అందింపవలెనని, రచయితలు తమ రచనల ద్వారా ఏనాడు సంతంలోని లోపాలను, మతాలను, ప్రాంతీయ విమానాలను, దరిద్రతను నిర్మూలించి మానవసేవకు, దేశసేవకు కృషి చేస్తారో అనాడే దేశం బాగుపడుతుందన్నారు.

అధ్యక్ష లక్ష్మీరంజనం వేటి రచయితలు చదువుతున్నారో ఇష్టాదులను వివరించారు. శ్రీయుత కల్యాణం వీరాస్వామి, రంధి సోమనాథం, వేదుల కృష్ణశాస్త్రి, అంగర వెంకటకృష్ణారావు కావ్యగానం చేశారు.

సాహిత్య గోష్ఠి

అనకాపల్లి శారదా గ్రంథాలయంలో ప్రముఖ రచయిత శ్రీ పురిపండా అప్పలస్వామి అధ్యక్షతన సాహిత్య గోష్ఠి జరిగినది. గోష్ఠిలో శ్రీ భమిడిపాటి రామగోపాలయ్యలు నవ్యసాహిత్యం పరిణామ విశేషాలను వివరించారు. శ్రీ బలివాడ కాంతారావు మాట్లాడుతూ, మానవుని నైతికపతనం నుంచి కొనాడమే కథాసాహిత్యం సమాజోద్దేశమని వక్కాణించారు. శ్రీ వాసా సుబ్రహ్మణ్యశాస్త్రి గేయ సాహిత్యం గురించి మాట్లాడుతూ అసామాన్యమైన ఆకర్షించేది గేయమని ఉదాహరణలతో వివరించారు.

శ్రీ గంటి శ్రీరామమూర్తి కథాకథల గురించి వివరించారు. శ్రీ ఉడుగంటి రామచంద్రయ్య నవ్యాంధ్ర సాహిత్యరీతులను వివరించారు. శ్రీ అంగర సూర్యారావు నాటకాల గురించి వివరిస్తూ సామాన్య ప్రజలలోనే పరిణామ మెదికారం రచయితలు అర్థమౌతుందన్నారు. శ్రీ గొల్లపూడి మారుతీరావు రేడియో నాటకాల ప్రత్యేకతను విపులీకరించారు. శ్రీ అల్లావఝ్ఝల శివశంకర శాస్త్రి తమ ఉపన్యాసంలో మానవ సాహిత్యంలో దక్కని విమర్శన అభివృద్ధి పొందవలెనని, నేటి విమర్శలు పాక్షికదృష్టితోనే వస్తున్నాయని చెప్పారు.

శ్రీ గ్రంథి వేంకటరమణయ్య దాలు కందన సమర్పణం గావించారు.

"సన్నయనుడులు" గ్రంథావిష్కరణ

విశాఖపట్నం, జనవరి 2— శ్రీ తిరిశిపుడు శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రి రచించిన "సన్నయనుడులు" అనే గ్రంథాన్ని విశాఖ "కవితా సమితి"వారు ప్రచురించారు. ఆ గ్రంథాన్ని విశాఖ వారపత్రికలో మొన్న శ్రీ తెన్నేటి విశ్వనాథం ఆవిష్కరిస్తూ, తెలుగు వారికు, సాహిత్యానికి కవిగారు గావించిన అఖండసేవ అందరికు మార్గదర్శకం అని వివరించారు.

శ్రీ విడిగి రామమూర్తిశాస్త్రి కరుగారి గ్రంథంలోని కొన్ని సందేహాలను ఉదహరిస్తూ వారి పాండిత్య ప్రతిభను కొనియాడారు. శ్రీ పురిపండా అప్పలస్వామి గ్రంథ ముద్రణకు శ్రీ విశ్వనాథం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ వారు అర్థికసహాయం చేశారన్నారు.

శ్రీయుతులు గంటి శ్రీరామమూర్తి, గ్రంథి కన్నయ్యపంతులు, మల్లాది రామకుందరావు గ్రంథ ప్రాశస్త్యం గురించి ఉపన్యసించారు. శ్రీ కల్యాణం వీరాస్వామి వద్యాలు చదివారు. శ్రీ దివాకర్ల రామమూర్తి వందనసమర్పణం చేశారు.

నృత్యనాటిక ప్రదర్శన

విశాఖపట్నం, జనవరి 2— ఆంధ్ర యూనివర్సిటి ఓపన్ ఎయిర్ ఆడిటోరియంలో మొన్న యూనివర్సిటిలో "పైకాలజీ. పాలా సైకాలజీ డిపార్టుమెంటు ప్రారంభోత్సవం సందర్భంగా పాలా సైకాలజీ, లైబ్రేరియన్ ప్రొఫెసరు కొనేరు రామకృష్ణారావు రచించిన "దంపతి" నృత్య నాటికను జయప్రదంగా ప్రదర్శించారు.

ఈ నృత్య నాటిక ప్రదర్శనంలో తండ్రిగా కుమారి, భార్యగా కుమారి సింధిని చక్కగా నటించి ప్రదర్శించారు. రచయిత ఈ నాటికను దైవేచ్ఛ చేశారు. శ్రీ మురిశెట్టి అన్నారావు నాయుడు రచయితను నటీనటులను అభినందించారు.

సామర్లకోట : సామర్లకోట సమితిలో ఉప్పులూరు గ్రామం ఎంపాయతిలో కొప్పరి తోట అభివృద్ధి సభకొరకు జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు.

ఉత్తమ నాటకాల రచనకు ప్రోద్బలం

ఔత్సాహిక సమాజాలవారు పూనుకోవలెనని రాజమండ్రి సభలో ప్రముఖుల సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 2 — ఇటీవల కళావర రక సంఘం హాలులో జరిగిన కర్పూరరి అర్థ వెంటరీవారి చతుర్థ నాటకాల పోటీలు విజయవంతంగా ముగిశాయి. బహుమతి ప్రదానం సభకు శ్రీ ఏ. వి. వై. రెడ్డి అధ్యక్షత వహించారు. కర్పూరరి వెంటరీ కార్యదర్శి శ్రీ దాకవరపు సుబ్బారావు స్వాగతం చెప్పారు.

అర్థ వెంటరీ ఉపాధ్యక్షులు శ్రీ కంచుమర్తి శ్రీరాములు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ వెమ్మకిపైగా నాటక సమాజాలు, మూడువేలకు పరిమితులేర్పడి నాటకాల పోటీలు జరుపుతున్నాయి. సంగీత నాటక అకాడెమి కొంత ఖర్చు పెడుతున్నా నాటకరంగం ఇటీవల సాధించిన అభివృద్ధికాని కొత్త నాటకాల రచనకాని మేమి కనబడదు. ఔత్సాహిక నాటక సమాజాలవారు రచనకర్తలకు, ఉదాత్త నాటకాలు ప్రాపేటుగా రచయితలను ప్రోత్సహించవలెనని అన్నారు.

మరొక ఉపాధ్యక్షులు శ్రీ మిడియాల వెంకటరావు ప్రసంగిస్తూ నందేళ్ల క్రితమున రచనలు ఎన్నవున్నా వున్న సమాజాలు పరిక్షస్థితి కొనుండక అయోమయస్థితిలో పడి తమ ఆశాంక్షకు అనుగుణ్యమైన కార్యక్రమాలను అమలుచేసుకోలేకపోతున్నారు. పరిస్థితుల ప్రభావం ఎలావున్నా సమాజాన్ని ముందుకు తీసుకుపోయే కృషి, రచనలు సాగించవలసినదేనని అన్నారు.

శ్రీ ఎ. రామకృష్ణయ్య కర్పూరరి అర్థ వెంటరీవారు ఔత్సాహిక నాటకసమాజాలకు ఇస్తున్న ప్రోత్సాహాన్ని అభినందించారు. లలితకళాశేఖర కార్యదర్శి శ్రీ గుండవునాడ ఉత్సవర్తి బహుమతి ప్రదానంచేశారు.

ఫలితాలు

ఉత్తమ ప్రదర్శనంలోహిజీ పొడక్షన్స్ వారి "మహానలం", ద్వితీయ ప్రదర్శనం వాహినీ థియేటర్స్వారి "ఇదేమిటి!", నటుడు: "మహానలం"లో రాజా పాత్రధారి శ్రీ ముద్దాడ కృష్ణ, ద్వితీయ నటుడు: "ఇదేమిటి!"లో ధనరాజు పాత్రధారి శ్రీ దరిశేసు, నటి: "మహానలం"లో సుదుమతి పాత్రధారిణి శ్రీమతి కాంతాదేవి, ద్వితీయ నటి: "ఇదేమిటి!"లో కాంత పాత్రధారిణి శ్రీమతి ఎస్. డి. లక్ష్మి, హాస్యనటుడు: స్టేట్ బ్యాంకి ఆఫీసర్స్ వారి "యాదవులు"లో నటించిన శ్రీ చైతన్యులు, దర్శకుడు: "మహానలం"శ్రీమల్లిన త్రిరామచంద్రమూర్తి, రచన: "ఇదేమిటి!" శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ.

ప్రత్యేక బహుమతి "మహానలం"రచించిన శ్రీ దేవేంద్ర.

కార్యదర్శి శ్రీ దాకవరపు సుబ్బారావు వందన సమర్పణం కావించారు.

కోటబొమ్మాళి సమితికి సహాయం

ప్రెసిడెంటు అభ్యర్థన

కోటబొమ్మాళి, జనవరి 2—శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి సమితి ప్రెసిడెంటు శ్రీ పొన్నాన చిన్నకృష్ణనాయుడు నేడొక పత్రికా ప్రకటన చేస్తూ తమ సమితికి తక్షణ సహాయం అందింపవలెనని ఈ కింది విధంగా అభ్యర్థించారు.

శ్రీకాకుళం జిల్లాలో గత మూడు సంవత్సరాలనుంచి వర్షాలు పడిగాలేక పంటలు పోయినాయి. ముఖ్యంగా కోటబొమ్మాళి పంచాయతీ సమితిలో ఈ సంవత్సరం వరాభావం చేత పంటలు పూర్తిగా పాడవడమేకాక తొమ్మిది గ్రామాలలో మంచినీటి కరవు ఏర్పడినది. దీనివలన ప్రజలకు, పశువులకు కూడా మంచినీళ్ళు దొరకక చాలా బాధలు పడుతున్నారు.

"గ్రామాలలో కూలీలకు పనులు లేక పొట్టపోషించుకొనలేక కడుకష్టపడుతున్నారు. దినికితోడు ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఆహారధాన్యములు దొరకడం చాలా కష్టంగా వున్నది.

"ప్రభుత్వంవారు ఈ ప్రాంతం ప్రజల కష్టాలను గ్రహించి, విధులను పత్వరమే విడుదలచేసి, పల్లె ప్రజలకు పని పాట్లు కల్పింపవలెనని. మంచినీటి బావులను త్రవ్వింపవలెనని, చౌక రేషను దుకాణాలు, గంజి కేంద్రాలు ఏర్పాటుచేసి సమితి పేద ప్రజానీకానికి సహాయం చేయవలెనని కోరుతున్నాడు.

మూడు నెలలుగా జీతాలు రాని ఉపాధ్యాయులు

మందస సమితిలో ఆకలితో ఒకరు మృతిచెందినట్టు వార్త

మందస, జనవరి 2— మందస సమితి ఉపాధ్యాయులకు అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల వేతనాలను ఇప్పటివరకు చెల్లించలేదని ముఖ్యముగా సమస్యలను పరిష్కరించడం జరగలేదని సమితి యూనియను అధ్యక్షులు శ్రీ వి. అప్పన్న తెలియజేస్తున్నారు.

ఒక ఉపాధ్యాయుడు ఆకలితోటంటతో మరణించాడని, పరిస్థితి విషమంగా వుందని అయిన వివరించారు. కడచిన నెల 30వ తేదీ ఉదయం ఎదిన్నర మంచి నాయుంతం అయిదుగంటల వరకు నాల్గువందల మంది ఉపాధ్యాయులు సమితి కార్యాలయంముందు ధరణ జరిపారని అయిన తెలియజేశారు.

పెక్కులు ఆర్. డి. ఓ. సమితి బి. డి. ఓలు ఒకవైపు వెరొకవైపు ఉపాధ్యాయ ప్రతినిధులు జరిపిన చర్చలు సఫలమయినాయని అన్నారు. ఈరోగింపులో ముందు భాగాన ఉపాధ్యాయులను నడిపారు.

ఈ సందర్భంగా ఒక బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు ఎ రామలింగస్వామి, టి. కె. భీష్మాచార్యులు, ఎం. బాలకృష్ణమ్మ, పి. సూర్యభూషణరావు సభలో ప్రసంగించారు.

మూడవ రోజు నాటికి తమ కోర్కెలు పరిష్కరించక నట్లయితే అయిదవ తేదీన సమ్మెకు రిహార్సలకార్యక్రమం నిర్ణయించింది.

పింఛనుదార్లకు సౌకర్యాలు

కడప విద్యా శాఖాధికారి హామీ

కడప, జనవరి 2— కడప జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ ఎ. సాయిబు మొన్న పింఛనుదార్ల సమితి సమావేశంలో ప్రసంగిస్తూ పింఛనుదార్లకు సౌకర్యాలు కల్పించవలెనని అయిన సమితి సభ్యులకు గల నివేదనలు, దీనిపట్ల నెలకు వేతనాలను ఇప్పటివలెనని మరికొన్ని సదుపాయాలను కల్పించవలెనని వివరించారు.

అధికారి తమ సమాధానాలలో వచ్చే ఏప్రిల్ 30 వ తేదీన పదవీ విరమణ చేసే ఉపాధ్యాయులందరికీ పింఛనీదారులకు పూరించి ఎంపికై, మరుసటి నెలనుంచే పింఛను పొందే సౌకర్యం కలుగచేస్తామని హామీ ఇచ్చారు.

ఇందుకు ఉపాధ్యాయ సంఘం వారు అయినకు కృతజ్ఞతలు తెలిపారు.

తునిలో ముగ్గురి ఘోరహత్య

బాకుతో పొడిచి చంపిన ముద్దాయి అరెస్టు

తుని, జనవరి 1—విన్న తెల్లవారు జామున అయిదున్నర గంటలకు తుని ప్రజలు అన్నిత్ర సమీపంలో శ్రీ గల్లా అప్పారావు బావమరిది అయిన తోట సుబ్బారాయుడు అవివ్యక్తి శ్రీ అప్పారావు భార్యను, ఇద్దరు కుమారులను బాకుతో పొడిచి చంపాడు.

పోలీసు సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ పయ్యాడ్ ఖాన్ తన పరివారంతో అరు నెలల తుంటి పలను. గాయపడిన మరొకవ్యక్తిని ఈ ఘోరానికి బలికాకుండా రక్షించారు.

ముద్దాయి సబ్ ఇన్-స్పెక్టరేమ కూడా దండయాత్రకు ప్రయత్నించగా, అయిన తప్పించుకొన్నాడు.

చివరికి పారిపోవడానికి సిద్ధంగా వున్న ముద్దాయిని తనపరివారం సహాయంతో సబ్ ఇన్స్పెక్టరు పట్టుకొన్నాడు.

గడి అంతా రక్తమయం అయింది. చిందరవందర కన్నడిలో నికి తీసుకొన్నారు. దర్యాప్తు జరుగుతున్నది.

పరకాల తాలూకా వతన్‌దార్ల సమ్మె

పరకాల, జనవరి 3 — పరకాల తాలూకా వతన్‌దారులు మొన్న ఇక్కడ సమావేశం జరిపి సమ్మెను పురస్కరించుకొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎలేటి, ఎట్వారీలు పనిచేయడం తో ఉరేగింపు చేసి తహసిల్దారుకు మెమోరాండం అందజేశారు. సభ శ్రీ బాసుదేవరావు అధ్యక్షతన జరిగినది. సర్వశ్రీ నరసింహారెడ్డి, దంగ్రాశేఖరరావు, ఎం. ప్రభాకరరావు, దుర్వాల మనోహరరావు ఉపన్యసించారు శ్రీ టి. ముక్తేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. శ్రీ వి. శ్రీధరరావు జాతీయగీతం పాడారు.

పాపానాయుడుపేట రూరల్ బ్యాంకి డైరెక్టర్ల ఎన్నిక

కాకినాడ, జనవరి 2— పాపానాయుడుపేట కోఆపరేటివ్ రూరల్ బ్యాంకికి ఈ కింద వారు డైరెక్టరుగా ఎన్నికయారు: శ్రీ ఆర్. కృష్ణమనాయుడు ప్రెసిడెంటు, శ్రీ జి. శ్రీనివాసరెడ్డి వైస్-ప్రెసిడెంటు. డైరెక్టర్లు: సర్వశ్రీ వేరం కృష్ణనాయుడు, ఎస్. సుబ్బారాయుడు, ఎం. లక్ష్మీనాయుడు, ఎస్. సుబ్బారావు మొదలి, ఎం. బొడ్డెన్నముదలి, ఎ. రామయ్య, పి. కృష్ణమనాయుడు.

తెనుగులెంక శ్రీ తుమ్మల సీతారామమూర్తి 67వ జన్మదినోత్సవం సందర్భంలో తీసిన ఫొటో. డాక్టర్ కె. సదాశివరావు, శ్రీ ఎన్. గురు ప్రసాదరావును కూడా చిత్రంలో చూడవచ్చు.

తూర్పు గోదావరి క్రీడోత్సవాలు

బి. సత్యనారాయణకు ఛాంపియన్‌షిప్ రోలింగుట్రాఫీ బహూకరణ

కాకినాడ, జనవరి 2— తూర్పుగోదావరి జిల్లా స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యాన నిర్వహించబడిన 1967-68 వ సంవత్సరం అటల పోటీలు కడచిన నెల 28 వ తేదీ సాయంత్రం కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ అధ్యక్షతన జరిగిన సభతో ముగిసినవి.

దేవాదాయ శాఖమంత్రి శ్రీ ఆర్. రామలింగరాజు ముఖ్య అతిథిగా ఈ సభలో పాల్గొన్నారు.

ఆంధ్ర పారిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీ పి. హెచ్. ఎస్. పి. శర్మ అతిథులకు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ శర్మను, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. గోవిందును కలెక్టరు శ్రీ పి. ఎస్ కృష్ణన్ అభినందించారు

విద్యపై మాత్రమే కాక, దేహదార్ఢ్యంపై కూడా విద్యార్థులు దృష్టిని కేంద్రీకరించాలని విద్యా మంత్రి రామలింగరాజు విజ్ఞప్తి చేశారు.

జిల్లా విద్యాధికారి శ్రీ కె. సుబ్రహ్మణ్యేశ్వరి బహుమతులను పంచారు. శ్రీ పి. హెచ్. ఎస్. పి. శర్మ వందన సమర్పణ చేశారు.

ఈ పోటీలలో గెలుపొందిన వారి వివరాలు ఈ దగువ నీయబడినాయి:

ఫుట్‌బాల్: పెద్దాపురం మెమోరియల్ క్లబ్ కాకినాడ.

హాకీ: కాకినాడ ఇండియన్ యంగ్ బాయిస్ బాస్కెట్‌బాల్: కాకినాడ బాస్కెట్‌బాల్ క్లబ్. వాలిబాల్: రాజమండ్రి అథ్లెటిక్ అసోసియేషన్ క్లబ్, బాల్‌బాడ్మింటన్: కాకినాడ జయశ్రీ క్లబ్.

కబడ్డీ: రంగరాయ మెడికల్ కాలేజి. షటిల్ బాడ్మింటన్ సింగిల్స్: డబుల్స్‌లను రంగరాయ మెడికల్ కాలేజి గెలుపొందింది. టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్‌లను కాకినాడ బాస్కెట్‌బాల్ క్లబ్బు గెలుపొందింది.

బాలురపోటీలు

రెల్లి యువజన క్లబ్బు బాడ్మింటన్, ఆంధ్రపారిటెక్నిక్ కబడ్డీ, రంగరాయ మెడికల్ కాలేజి షటిల్ బాడ్మింటన్ డబుల్స్‌లలో గెలుపొందారు.

బాలికలపోటీలు

అన్నవరం పత్యవతీదేవి కళాశాల బాడ్మింటన్ (సింగిల్స్ & డబుల్స్)లోను, త్రోబాల్‌లోను గెలుపొందగా, రంగరాయ మెడికల్ కాలేజి గర్ల్స్ షటిల్ బాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, టేబుల్ టెన్నిస్ సింగిల్స్‌లలోను గెలుపొందారు.

పురుషుల క్రీడలలో పెక్కింటివి ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసులు గెలుపొందారు. శ్రీ దంటు భాస్కరరావు బహూకరించిన స్పోర్ట్సు ఛాంపియన్‌షిప్ రోలింగు ట్రాఫీకి ఎ. ఎస్. పి. కి చెందిన వి. సత్యనారాయణకు ఇచ్చారు. ఇతడు పంద మీటర్లు, రెండు వందల మీటర్లు, జావెలిన్ త్రోలలో ప్రథముడుగా వచ్చాడు. అయిదువేల, పదివేల మీటర్లలో ఎ.పి. ఎస్. పి. కి చెందిన ఎ. జాన్ ప్రథముడుగా వచ్చాడు. 110,400 మీటర్ల హర్డిల్స్‌లలో పి.హెచ్. ఎర్రయ్య, హైజంపు జావెలిన్‌లలో వి. జోసెఫ్, డిస్కస్, షాట్‌పుటింలలో ఎం. నాగేశ్వరరావు, ప్రథముడుగా వచ్చారు. జోల్లి థ్రెట్లిక్ క్లబ్, ఎస్. ఆర్. ఎం. టి. కొప్పుడవు గెలుపొందారు.

బాలుర థ్రెట్లిక్ పోటీలలో స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్‌ను శ్రీ టి. మోహనకృష్ణ కుమారి గెలుపొందాడు.

ఈ రోలింగు ట్రాఫీని శ్రీ ఎం ఎస్. ఎస్. వారిటిని కాకినాడ విరాళంగా ఇచ్చింది.

బాలికల స్పోర్ట్సులో ముసిసిపాలిటీ గర్ల్స్ హైస్కూలుకు చెందిన కుమారి పై. భవదీశ్వరి స్పోర్ట్సు ఛాంపియన్‌షిప్ రోలింగు ట్రాఫీని గెలుపొందారు, ఈ ట్రాఫీని శ్రీ పైడా వెంకటనారాయణ విరాళంగా ఇచ్చారు.

ఆకివీడులో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, జనవరి 2—ఇక్కడి మొన్న జరిగిన శ్రీ పులపర్తి అయ్యన్న మెమోరియల్ అసమ అండ్ ధ రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ జూనియర్ ఫైనల్స్‌లో రాజమండ్రి భారత మోటార్సు జట్టు 21,20, 20.17, 20.17 స్కోరుతో అందరు ఆంధ్రపైంటిపిక్ ఎంప్లాయీస్ క్లబ్‌ను ఓడించింది.

తదనంతరం సీనియర్స్ లీగ్ పద్ధతిలో జరిగిన పోటీలో ఈ జట్టులు పాల్గొన్నవి.

ఆంధ్ర పైంటిపిక్ ఎంప్లాయీస్ క్లబ్ 29.15,29.23 స్కోరులో భారత మోటార్స్ "ఎ" జట్టును ఓడించారు.

భారత మోటార్స్ "ఎ" జట్టు 28.29, 29.2,29.16 పాయింట్లతో విజయవాడ పోస్టల్ క్లబ్‌ను ఓడించారు. విజయవాడ పోస్టలేకట్ 14 20,19,13,20,12 స్కోరుతో చిన్నీ మెమోరియల్ జట్టును ఓడించారు.

భారత మోటార్స్ "ఎ". 29.32, 8.29, 29.16 తో భారత మోటార్స్ "బి" ని ఓడించారు, కాకినాడ జూనియర్ క్లబ్, చిన్నీ మెమోరియల్ క్లబ్‌పై 29.14, 20.13 తో గెలుపొందాయి.

ఆంధ్ర పైంటిపిక్ కంపెనీ, పోస్టల్ క్లబ్‌ను 28.29, 29.14, 20.25 తో ఓడించింది.

జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు

రాజమండ్రిలో

రాజమండ్రి, జనవరి 2—రాజమండ్రిలోని భారత్ బాడ్మింటన్ క్లబ్ తొమ్మిదవ తేదీ నుంచి ఆరు రోజులపాటు 1967వ సంవత్సరం జాతీయ బాడ్మింటన్ 13వ ఛాంపియన్‌షిప్ పోటీలను ఇక్కడ నిర్వహిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని వర్కింగు జిల్లాలలో జాతీయ పోటీలు జరగడం ఇదే ప్రథమం. ఆంధ్ర, బిహారు, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, మద్రాసు, మైసూరు, కేరళ, హైదరాబాద్, మధ్యప్రదేశ్, ఢిల్లీ, బొంబాయి, మహారాష్ట్ర, పాండిచ్చేరి, ఇండియన్ రైల్వేస్‌లతో సహా 14 టీములు పేరు ఇప్పటి వరకు తమకు అందినవని అర్జునార్జున శ్రీ టి. వెంకటనారాయణ పేర్కొన్నారు.

రాజస్థాన్ జట్టు కూడా పాల్గొనగలదని భావించడం జరుగుతున్నదని అయిన అన్నారు.

లేడీస్ బాడ్మింటన్ పోటీలో ఆంధ్ర, మైసూరు, కేరళ, హైదరాబాద్‌లు పాల్గొనగలదని అంగీకరించాయి. బొంబాయి, మద్రాసు, రాజస్థాన్‌ల జట్లు ఇంతవరకు తమ అంగీకారం తెలుపలేదని అయిన అన్నారు

బాలుర పోటీలో ఆంధ్ర, హైదరాబాద్, మద్రాసు, మైసూరు, కేరళ, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, బీహారులు పాల్గొంటున్నాయని కూడా శ్రీ వెంకటనారాయణ వివరించారు.

సాలూరు సమితి బడ్జెట్టు

సాలూరు, జనవరి 2 — శ్రీకాకుళం జిల్లా సాలూరు పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగింది. ఆ సమావేశంలో 1967-68 వ సంవత్సరం రివైజ్డు బడ్జెట్టును, 1968-69 వ సంవత్సరం ఎస్టిమేటు బడ్జెట్టును ఆమోదించారు.

1967-68 వ సంవత్సరం రివైజ్డు బడ్జెట్టు అదాయము రు 20, 69, 65? లు కాగా వ్యయము రు 19, 41, 740 లు

1968-69 వ సంవత్సరం ఎస్టిమేటు బడ్జెట్టు అదాయము రు20, 03,245లు కాగా, అర్పు 18, 97, 960 లు.

మాధవరంలో స్టేట్ బ్యాంకి పే ఆఫీసుకు ప్రారంభోత్సవం

కడప, జనవరి 2—కడపజిల్లా పరిషత్తు అధ్యక్షులు డాక్టర్ డి. ఎస్. రెడ్డి మాధవరం వద్ద స్టేట్‌బ్యాంకి ఆఫ్ ఇండియా పే ఆఫీసుకు ప్రారంభోత్సవం చేశారు.

స్థానిక నాయకులు డాక్టర్ రెడ్డికి స్వాగత సత్కారం సమర్పించారు.

సమితి అధ్యక్షులు శ్రీ రమణారెడ్డి, కార్యదర్శి శ్రీ రత్నప్రభాపతి పాల్గొనగా బంధాల అధికారి శ్రీ ఎం ఎస్. విశ్వేశ్వరరావు ఈ సందర్భంలో ప్రసంగించారు.

రాష్ట్రంలో ప్రాజక్టుల ప్రాముఖ్యం

గూడూరులో కేంద్రమంత్రి డాక్టరు కె ఎల్. రావు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జనవరి 2— కేంద్రనీటి పారుదల మంత్రి డాక్టరు కె. ఎల్ రావు, విద్యుత్ మంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్‌తో కలిసి ఇటీవల ఈ పట్టణాన్ని సందర్శించారు.

కోయినా జూకరంవల్ల అనటకుగాని, కోయినా ప్రాజెక్టుకుగాని నష్టం సంభవించలేదని అయిన ఎత్తికా పలేకడులతో పేర్కొన్నారు.

రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులను విస్తారంగా పెంచేందుకు నలుగు పెద్ద ప్రాజక్టుల నిర్మాణం పూర్తిచేయడమవసరమని డాక్టరు రావు అన్నారు. అవి వంశధార, పోతంపాడు, పోలవరం, నాగార్జునసాగరు అని అయిన అన్నారు. వీటిలో రెంటి నిర్మాణం కొంతవరకు పూర్తయిందని, ఆర్థిక కొరతవల్ల పోతంపాడు ప్రాజెక్టు పని ముందకొడిగా సాగుకున్నదన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రు. 480 కోట్లను ఇప్పటికే హెచ్చించడం జరిగిందని, దానిని పూర్తి చేయడానికి మరొక రు. 30 కోట్లు కావలయునని అన్నారు. మొదటి మూడు ప్రాజెక్టులు పూర్తయినట్టయితే మరొక సదిలక్షల ఎకరాలు అదనంగా సాగవుతుందని ఇందువల్ల ఆహారధాన్యాల ఉత్పత్తిలో కొరత ఏర్పడదని అయిన అన్నారు.

నెల్లూరుజిల్లాకు పరిచయించినంత వరకు కనిగిరి రిజర్వాయరులో నీరులేకపోవడంవల్ల చుట్టుపక్కల చెరువులన్నీ ఈ పరిస్థితినే ఎదుర్కొనవలసి వచ్చినదని. ఇందువల్లనయినా పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు తప్పనిసరి అవుతున్నదని డాక్టరు రావు వివరించారు.

నెల్లూరు జిల్లా కంభంపాడు కాలవ నీటి పారుదల ఎత్తరం అమలుజరపడం జరిగిందని వంపుమీనుంచి అమామ్‌దర్ల వరకుగల 23మైళ్ళ మెయిన్ కాలవను రు 90లక్షలతో బాగు చేయడం జరిగిందని, ఈ ప్రాజక్టును పూర్తిచేయడానికి ఒకకోటి 23 లక్షల రూపాయలు అవసరమని వివరించారు.

దేశాభివృద్ధికి, ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయాభివృద్ధికి ఈ ప్రాజక్టులన్నీ తప్పనిసరి అయినప్పటికి ఆర్థిక కొరతవల్ల జాబితాలోని ప్రారంభించడం సాధ్యంకాదని అన్నారు.

ఇప్పటికే ప్రారంభించి, కొంతవరకు పూర్తయిన ప్రాజెక్టులను ప్రభుత్వం తగు విధానం చేయవలదని వివరించారు.

శ్రీయుతులు ఎన్. గోపాలన్ (ఎన్. ఇ) పయ్యాడ్ జైనులు బర్దీన్ (ఇ. ఇ) తదితరులు ఈ సందర్భంలో వున్నారు.

గిరిజనులకు దీర్ఘకాలిక ఋణాలు

వరరామచంద్రపురం సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

వరరామచంద్రపురం, జనవరి 2.ఖమ్మం జిల్లా వరరామచంద్రపురం సమితి అధ్యక్షులు శ్రీ కె. నాగయ్య ఏడొక ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా విజ్ఞప్తిచేశారు :

"ఖమ్మం జిల్లా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం గిరిజనులు తమ భూములను అభివృద్ధిపరచుకొని వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చుకోవడానికి ముందుకు వస్తున్నప్పటికి కేంద్ర ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం ఏటాలాగాల గిరిజనులకు కూడా దీర్ఘకాలిక అప్పులను మంజూరుచేయడానికి స్థానిక భూమి తనఖా బ్యాంకులు విరాళరిస్తున్నాయి.

"గిరిజనాభివృద్ధి సమితులను ఏర్పరచి, ఈ ప్రాంతం గిరిజనులకు కాలాన్నిక ఋణాలను ఇస్తున్నప్పటికి, దీర్ఘకాలిక ఋణాలను కూడా కనీసం ఎట్టాలు ఉన్నవారికైనా ఇవ్వడానికి ఉత్తరువులో అవకాశం కల్పించడం అవసరం.

"ఈ విషయంలో కలెక్టరు వర్మిషన్ ఉన్నవారికి ఇవ్వవచ్చని చెప్పడం గిరిజనుల విషయంలో వారిని ఇబ్బందులకు గురిచేయడమే కాగలదు."

చోడవరం కోపరేటివ్ బ్యాంకి కార్యవర్గం

చోడవరం, జనవరి 2— చోడవరం కోపరేటివ్ బ్యాంకికి ఇటీవల జరిగిన ఎన్నికలలో ఈ కింది కార్యవర్గం సభ్యులు ఎన్నికయ్యారు:

అధ్యక్షులు శ్రీ విజ్ఞపబోయేశ్వరరావుఉపాధ్యక్షులు శ్రీ జి. అప్పలనాయుడు,కోశాధికారి: శ్రీ కె. అప్పలరాజు డైరెక్టర్లు: శ్రీయుతులు వి. కృష్ణమూర్తి, కృష్ణారావు, సుబ్రహ్మణ్యం, గొడునాయుడు.

"విద్యాభాస్కర" బిరుదు

వెలుగోడు, జనవరి 2— కర్నూలు జిల్లా వెలుగోడులోని జిల్లాపరిషత్తు హైస్కూలుకు చెందిన శ్రీ అబ్దుల్‌రహీంకు సెంట్రల్ బోర్డు ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు "విద్యాభాస్కర" బిరుదును ఆయన హిందీ భాషకు చేసిన సేవకు ప్రతిఫలంగా ప్రదానం చేశారు.

దినవాక్యం

"ప్రణాళికా బద్ధంగా విద్యాభివృద్ధి"

కేంద్ర కార్మిక శా

అశ్లీల చిత్రాలపట్ల ఉదాసీన వైఖరి

తగదని మద్రాసులో "నెఫ్టా" ఉత్సవాలను ప్రారంభిస్తూ శ్రీ అక్కినేని హెచ్చరిక

సినీ, నాటకరంగాల క్షీణదశకు ప్రేక్షకులే బాధ్యులని శ్రీ ఎస్. వి. రంగారావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) మద్రాసు, జనవరి 2—

అశ్లీల చిత్రాలపట ప్రజలు ఉదాసీన వైఖరిని అవలంబించడం తగదని మొన్న ఇక్కడ కృష్ణా సభ హాలులో "నెఫ్టా" నాటకోత్సవాలను ప్రారంభిస్తూ సినీ నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు హెచ్చరించారు.

ప్రస్తుతం నిర్మించి ప్రదర్శిస్తున్న సినిమాలలో అశ్లీలమైన అనేక దృశ్యాలు నవసమాజాన్ని కాలుష్యంగా కాటువేస్తున్నట్లు అనేక మంది అనేకవిధాలుగా విమర్శిస్తున్నారని, ప్రతి విషయానికి సమ్మెలు చేయడం అలవాటుపడిన వారంతా అశ్లీల చిత్రాలు ప్రదర్శించకుండా పికెటింగులు జరిపి తీరవలసిన ఈ సమస్య పరిష్కారం కావాలని, విమర్శించే వారే ఎక్కువగా ఇలాటి చిత్రాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన విమర్శించారు.

తొలుత నటీనటులకు, ఆహ్వానితులకు నెల్లూరు ఫిలిమ్ క్రిటిక్స్ అకాడమీ కార్యదర్శి దేశా రాధాకృష్ణ స్వాగతం చెప్పారు. ప్రముఖ సినీనటి శ్రీమతి అంజలీదేవి నటరాజ పూజతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ నెల్లూరులో వున్న ఫిలిం క్రిటిక్స్ అకాడమీ సభ్యులు మద్రాసులో అనేక కష్టనష్టాలకు గురై నిర్వహిస్తున్న నెఫ్టా అధ్యక్షులు శ్రీ ఎం. సలీం బేగ్, కార్యదర్శి శ్రీ దేశా రాధాకృష్ణను అభినందించారు. ప్రతిసారీ కళాకారులకి నాటక రంగం కన్నతల్లి వంటిదని, ఆంధ్రదేశంలో వెలువడిన అనేక నాటక కళాపరిషత్తులతో తనకు ప్రత్యక్ష సంబంధం వున్నదని, అదో ఒక రూపంలో సహకరించడం తప్ప తాను కార్యకర్తగా వ్యవహరించడం లేదని, సినీ కళాకారులందరు పరిషత్తులకు కార్యకర్తలుగా వ్యవహరించడం మంచిదని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

తాము నిర్మించిన భక్తప్రహ్లాద చిత్రంలో 42 మంది కొత్త నటీనటులకు అవకాశం కల్పించామని, అలాగే ఇక్కడ నిర్వహిస్తున్న నాటక పోటీలలో పాల్గొనటంవల్ల, సమర్థులైన కళాకారులకు చిత్రపరిశ్రమకు, దర్శకులకు అవకాశాలు కల్పించుకోవలసిన శ్రీ నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

సినిమా రంగం కేవలం వ్యాపారంగానే కాక కళాస్ఫూర్తితో కూడా వుండవలసిన, ఇటీవల విడుదల అయిన రంగుల రాట్నం, లేదమనసులు, పదరంగం, ఉమ్మడి కుటుంబం పూలరంగడు వంటి చిత్రాలు ప్రజారంజక పురస్కారాలు, వాటిలో అశ్లీలం ఏమీ లేదని, ఇతరత్ర చిత్రాల నిర్మాణానికి ప్రోత్సాహకరమైన నటీనటుల సినిమా ప్రవేశం అత్యంత అవసరమని, సినీరంగం అభివృద్ధి నాటక రంగం అభివృద్ధి అవసరమని అక్కినేని వక్కాణించారు.

సభకు సమన్వయకర్తలు శ్రీ ఎస్. వి. రంగారావు అధ్యక్షత వహిస్తూ, దేవాలయాలపై బూతు బొమ్మలు వున్నాయని, కొందరు దేవుడు పటాలు మాడకుండా దైవ విగ్రహాలనే ఆరాధిస్తున్నారని, చిత్రాలలో అశ్లీలతను విడిచి సభ్యతనే తీసుకోవాలంటారు. చెట్టు పేరు చెప్పుకుని కాయలు అమ్మే ఎద్దు తికి నటీనటులు సంస్థ చెప్పవలసిన నాటక కళాక్షీణత లేదని, మానవులలో కళా తృష్ణ క్షీణిస్తున్నదని, మంచి చిత్రాలు ప్రేక్షకులు పోత్సహిస్తే నిర్మాతలు మంచి చిత్రాలు తీస్తారని, సత్కారాలు నాటకరంగాల అభివృద్ధికి, క్షీణదశకు ప్రేక్షకుల బాధ్యులని విమర్శించారు.

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణ వేదకాలం నుంచి ఇప్పటివరకు కళలలో వచ్చిన మార్పులను ఏపులీకరించారు.

రాష్ట్రమంత్రులు, ఎమ్మార్యులు, దర్శకులు, నిర్మాతలు, పెద్దలుఎందరో ఇచ్చిన సందేశాలను ఉపాధ్యక్షులు శ్రీ వి. కృష్ణకుమార్ వివరించారు.

అయిదవ రోజువరకు కొనసాగే ఈ పరిషత్తు ప్రారంభోత్సవానికి అనేకమంది ప్రముఖ నిర్మాతలు, దర్శకులు, నటీనటులు హాజరయారు.

సమావేశానికి ప్రముఖదర్శకులు శ్రీఆదుర్తి సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు శ్రీ విడియాల వరప్రసాదరావు ప్రదర్శించిన నాటకాలు, నాటికలను సమీక్షిస్తారు. శ్రీమతి జమున బహుమతి ప్రదానం కావిస్తారు.

హైకోర్టులో సబ్ రిజిస్ట్రార్ల రిట్ పిటిషన్

హైదరాబాద్, జనవరి 2— ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కిందటి శనివారం నాడు తెలంగాణా కో-ఆపరేటివ్ సబ్-రిజిస్ట్రార్ల తరపున దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ వైద్య వివారణకు తీసికొన్నారు.

దివంగతుడు 27 వ తేదీన ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు అమలును నిలుపుదల చేయాలని కూడా న్యాయమూర్తి ఆదేశించారు.

ప్రభుత్వం ఉత్తరువు ప్రకారం కో-ఆపరేటివ్ సొసైటీలకు దేశంలోని 28 మంది డిప్యూటీ రిజిస్ట్రార్లు తాత్కాలికంగా ప్రతి తరగతి డిప్యూటీ రిజిస్ట్రార్ల హోదాను పొందుతారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెక్కు సార్లు లిఖిత పూర్వక విజ్ఞప్తులు సమర్పించినప్పటికీ ఆంధ్రప్రదేశ్ అవతరణ జరిగి ఎదకొండు సంవత్సరాలు పైగా గడిచిన తర్వాత కూడా రాష్ట్ర పునర్నిర్మాణ చట్టంలోని 115వ విభాగంలో సూచించిన విధంగా ఆంధ్ర, తెలంగాణా ఉద్యోగుల విభజీకరణ జరగలేదని రిట్ పిటిషనర్ల వాదం.

విజయవాడలో డాక్టర్ గాదిరాజు వెంకటేశ్వరరావు మృతి

విజయవాడ జనవరి 2— మహా సిద్ధ హోమియోపతి వైద్యులు శ్రీ గాదిరాజు వెంకటేశ్వరరావు గతరాత్రి ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు, ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు.

శ్రీ వావిలాల రాజకీయ సేవలు

గుంటూరు సన్మానసభలో ప్రశంసలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, జనవరి 2—

ప్రముఖ శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సాంఘిక, రాజకీయ సేవలను మొన్న ఇక్కడ జరిగిన ఆయన షష్టిపూర్తి సన్మాన సభలో ప్రముఖులు ప్రశంసించారు.

స్థానిక శ్రీ ఏకా దండయ్య వంతులు హాలులో శ్రీ మామిడి రామమూర్తి ప్రార్థన. శ్రీ చేతనభట్ల హరి బృందం వేద పఠనంతో సన్మాన సభ కార్యక్రమం ప్రారంభమైనది. సభకు శ్రీ కొవ్విడి లింగరాజు అధ్యక్షత వహించారు. ఆహ్వానసంఘం కార్యదర్శి శ్రీ బొడుపల్లి సోమయాజులు స్వాగతం పలికారు.

గుంటూరు జిల్లాలోని స్వాతంత్ర సమరయోధులైన శ్రీయుతులు కన్నెగంటి సూర్యనారాయణమూర్తి, చింతమనేని భావయ్యచౌదరి, తుమ్మల బసవయ్య, ఎనమండ్రు వెంకటసుబ్బయ్య, దేశభక్తుని బసవలింగయ్య, బొడ్డులి సుబ్బయ్య, పేడూరి నాగేశ్వరరావు, బావలి సూర్యనారాయణ, చుండూరు వెంకయ్య, దామరాజు పుండరీకాక్షుడు, శ్రీమతి తుమ్మల దుర్గాంబ ప్రభృతులను ఈ సందర్భంగా పూలమాలలతో సత్కరించారు.

శ్రీ వావిలాలను ప్రశంసిస్తూ శ్రీయుతులు ఓరుగంటి నీలకంఠశాస్త్రి, దామరాజు పుండరీకాక్షుడు, దాసరి ప్రసాదరావు, కులపతి, పిల్లలమర్రి వెంకట హనుమంతరావు, దేవిదీక్షితులు, కొల్లా శ్రీకృష్ణారావు, తిప్పాభిరవస్వామి పద్యాలను చదివారు. శ్రీయుతులు తుమ్మల వీరభద్రమూర్తి, కొండవీటి వెంకట కవి ప్రభృతులు పంపిన పద్యాలను కూడా సభలో చదివించారు.

రాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుస్సేన్, మాజీ రాష్ట్రపతి సర్వే రాధాకృష్ణన్, యు.పి. గవర్నరు డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి, బీహారు మాజీ గవర్నరు ఎం. అనంతశయనం అయ్యంగారు, శ్రీ హెచ్. వీరారామరెడ్డి, మంత్రులు శ్రీయుతులు తోట రామస్వామి, టి.వి. రామిరెడ్డి, కె. విజయభాస్కరరెడ్డి, శ్రీ ఎం. భక్తవత్సలం, కొప్పుల వెంకటస్వామి, శ్రీ బ్రహ్మయ్య, శ్రీయుతులు మాడపాటి హనుమంతరావు, ఎ. భగవంతరావు మూర్తిరాజు, ప్రభృతి కోటయ్య, సి. వి. కె. రావు, బి. రామకృష్ణరాజు, ధారా గోపాలకృష్ణ ప్రభృతులు పంపిన సందేశాలను ముప్పవరపు కొప్పులర్ శ్రీ బందా కొటేశ్వరరావు చదివారు.

అల్జీరియన్ రెబెలిగేట్ నాయకుడు బ్రాహిమి పరీ బ్రూటియాన్ శ్రీ వావిలాలను అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ బి. సోమయాజులు కార్యదర్శి వివేదికను సమర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సంచికగా వెలువరించిన "నా దేశం" ఎడిటరు సంపాదకులు శ్రీ శీలాంధ్రి శ్రీ వావిలాలకు బహూకరించారు.

తమకు జరిగిన సన్మానానికి ప్రత్యుత్తరమిస్తూ శ్రీ వావిలాల ఇలా అన్నారు:

"ఈ సన్మానంలో నాపై భారం ఎక్కువైంది. మీ హృదయాలను స్వీకరిస్తాను త్యాగమూర్తులు, సేవాతత్పరులు, ఎక్కువగలిగిన స్వాతంత్ర్య సమరయోధులను కూడా సత్కరించడం ముదావహం. ఎవరికోసం దేశ స్వాతంత్ర్యాన్ని కోరామో ఆ విషయాన్ని మనం విస్మరించరాదు సామాన్యుడు స్వాతంత్ర్య ఫలితాన్ని అనుభవించినప్పుడే మనకు ఆనందం. ప్రజాసేవ ప్రధాన లక్ష్యంగా పెట్టుకొన్న త్యాగమూర్తులు ఈనాడు దేశానికి ఎంతైనా అవసరం నాకు అత్యంగౌరవం ఉన్నది. అది ప్రాయుబేధాలు ఉండవు సహజం."

సన్మాన సంఘం అధ్యక్షులు శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రి వందన సమర్పణం కావించారు.

భాషా సమస్యపై ఎస్.ఎస్.పి. మహాసభలో గందరగోళం

20 గంటలపాటు తీవ్ర చర్చ పిమ్మట స్వల్పమైన సవరణతో తీర్మానం ఆమోదం

లష్కర్, జనవరి 2—

సంయుక్త సోషలిస్టు పార్టీ తృతీయ జాతీయ మహాసభ గత అర్ధరాత్రితో ముగిసింది. అయిదు రోజులపాటు జరిగిన ఈ మహాసభ మొత్తంమీద పది తీర్మానాలు ఆమోదించింది.

భాష, మత సామరస్యం, పార్టీ రాజకీయ విధానం, ఉత్తర ప్రదేశ్ మిశ్రమ ప్రభుత్వం నుంచి వైదొలగాలని ఎస్. ఎస్. పి. మంత్రులకు ఆదేశం, పశ్చిమ బెంగాల్ పరిస్థితి, ఇంగ్లీషు వ్యతిరేక వైఖరిపట్ల బీహార్, యు. పి. విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ తీర్మానం మొదలైన వివిధ సమస్యలపై ఈ తీర్మానాలు చేశారు.

వివాదాస్పదమైన భాషా తీర్మానంపై రెండు రోజులు చర్చ జరిగిన తర్వాతే, ఆ తీర్మానం ఆమోదింపబడింది.

ఒకదశలో సభలో పెద్ద గందరగోళం ఏర్పడింది. చివరకు ప్రతిపాదనలు సవరణను ఆమోదించడానికికూడా సిద్ధంకాలేవు.

చైర్మన్ శ్రీ ఎస్. ఎం. జోషి మైక్ వద్దకు వచ్చి పోటింగ్ జరుగుతుందని ప్రకటించారు.

శ్రీ మధులిమయే శ్రీ రాజ్ నారాయణ్, శ్రీ డి. ఎస్. పొన్నుస్వామి తదితరుల జోక్యంచేసుకొన్న తర్వాత పరిస్థితి చక్కబడింది.

బీహార్ ఉపముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూరి గతరాత్రి ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ మహాసభ రూపొందించిన విధానానికి, కార్యక్రమానికి అణుమాత్రంగా బీహార్‌లో ఎస్. ఎస్. పి. వ్యవహరించగలదని అన్నారు.

ఆమోద యోగ్యమైన కార్యక్రమం అమలు జరిగేటట్లు పార్టీ మంత్రులు తమ శక్తులా ప్రయత్నించగలరని కూడా ఆయన పేర్కొన్నారు.

విధానం నుంచి దూరమవుతున్నట్టు కనుగొనిన క్షణంలో తాము మంత్రివర్గం నుంచి రాజీనామా చేయగలనని శ్రీ ఠాకూరి అన్నారు.

"సోషలిస్టు ఉద్యమంలో నూతన శకం"

అఖిల భారత ఎస్. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎం. జోషి గత రాత్రి ఇక్కడ పి. టి. ఐ. ప్రతినిధితో మాట్లాడుతూ, పార్టీ మూడవ జాతీయ మహాసభ దేశంలో సోషలిస్టు ఉద్యమ చరిత్రలో నూతనాధ్యాయాన్ని సృష్టించిందని అన్నారు.

మహాసభ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, శ్రీ జోషి మహాసభ పరిపూర్ణంగా విజయవంతమయిందని, పార్టీ దృష్టితో, ప్రత్యేకమైన నిర్ణయాలకు రావటం జరిగిందని తెలియజేశారు.

ఈ మహాసభకు పెద్ద సంఖ్యలో ప్రతినిధులు, పరిశీలకులు హాజరయ్యారని పార్లమెంటు సభ్యులు శ్రీ మధులిమయే అన్నారు.

అయిదు రోజులపాటు జరిగిన మహాసభకు ప్రజలు కూడా ఊహించనంతటి సంఖ్యలో రావడం జరిగిందని ఆయన అన్నారు.

పి. ఎస్. పి. దేశంలో ప్రముఖ పార్టీ అని, ప్రజా పార్టీ అని ఋజువు చేసుకున్నదని ఆయన చెప్పారు.

భాషా తీర్మానం ఆమోదం

సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ మహాసభ 20 గంటలపాటు తీవ్రమైన చర్చ జరిపి ఏకపక్షమైన స్వల్పమైన సవరణతో పార్టీ భాషా విధానంపై ఏకాభిప్రాయమైన తీర్మానాన్ని గతరాత్రి ఆమోదించింది.

ఈ సవరణ కేంద్రం ప్రభుత్వోద్యోగులకు అభ్యర్థుల ఎన్నికకు సంబంధించినది.

మొత్తంమీద తీర్మానానికి 49 సవరణలు వచ్చాయి. శ్రీ మధులిమయే ప్రవేశపెట్టిన ఒక సవరణను మాత్రం మహాసభ ఆమోదించింది.

శ్రీ రామ్ సేవక్ యాదవ్ ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నిక

పార్లమెంట్ సభ్యుడు శ్రీ రామసేవక్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి శ్రీ మహావీర్ సింగ్ భారతి (మహారాష్ట్ర) పై 222 ఓట్లతో ఓడించి తిరిగి ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

శ్రీ యాదవ్‌కు 774 ఓట్లురాగా శ్రీ భారతికి 553 ఓట్లువచ్చాయి.

జాతీయ కార్యవర్గంలోని 23 మంది సభ్యులకు పోటీలైన ఓట్ల లెక్కింపు అర్ధరాత్రి తర్వాతకూడా కొనసాగింది. ఫలితాలు నేడు వెల్లడవుతాయి.

జాతీయ కార్యవర్గంలోని 23 స్థానాలకు 165 మంది నామినేషన్లు వేశారు.

గ్రామదాన ఉద్యమం సాధించిన విజయం

గత సంవత్సరానికి 46,755 గ్రామాల దానం

ఇందోర్, జనవరి 2— 1967 డిసెంబర్ 31 వరకు 16 రాష్ట్రాలలో 46,755 గ్రామాలు గ్రామదాన ఉద్యమానికి సమర్పించబడినట్టు సర్వోదయ వర్గాలవారు విస్పష్టంగా చెప్పారు.

దానంచేయబడిన ఈ గ్రామాలలో బీహారులోని దర్భాంగా జిల్లా మొత్తంతోపాటు 217 డెవలప్‌మెంటు బ్లాకులు కూడా ఉన్నాయి.

గ్రామదాన ఉద్యమంలో బీహార్ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకంటె ముందంజ వేసింది 16,397 గ్రామాలు దానంచేయబడ్డాయి. 111 డెవలప్‌మెంటు బ్లాకులు కూడా విరాళంగా ఇవ్వబడ్డాయి.

"ప్రస్తుత సమయానికి తగిన నాయకుడు"

అన్నాదురై విగ్రహావిష్కరణ సందర్భంలో రామస్వామి ముదలియార్ ప్రశంస

మద్రాసు, జనవరి 2— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ వి. ఎన్. అన్నాదురై ప్రస్తుత పరిస్థితులలో నాయకత్వం వహించడానికి తగిన వ్యక్తి అని విస్పష్టం. సాయంత్రం ఇక్కడ మౌంటురోడ్డులో ఆయన కంచు విగ్రహం ఆవిష్కరణ ఉత్సవం సందర్భంలో పలువురు ప్రస్తుతించారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ నర్ ఎ. ఆర్. ముదలియార్ హిందీ సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొనే దేశ పెద్దరర్ వ్యవస్థను పరిరక్షించగల శక్తి ఒక్క అన్నాదురైకి మాత్రమే ఉన్నదని అన్నారు.

ఇండియా మొత్తానికి హిందీని ఏకైక అధికారభాషను చేయడానికి జరుగుతున్న ప్రయత్నాన్ని విమర్శిస్తూ ఇంత పరిణామైన భూభాగంలో వివిధంగా 50 కోట్ల మంది ప్రజలు వేల సంవత్సరాల కాలంలో హిందీని అధికారభాషగా స్వీకరించడగలరని భావించడం మూర్ఖతకు పరాకాష్ఠ అని శ్రీ రామస్వామి ముదలియార్ అన్నారు. రాజ్యాంగంలో "జాతీయభాష" అనేమాట కనపడిందని అటువంటప్పుడు "జాతీయభాష" "సంధాన భాష" "పరిపాలన" అనే మాటలు మెజారిటీ నియంత్రణాన్ని మైనారిటీమీద రుద్దడానికి ఉద్దేశించబడిన ముసుగు అని ఆయన అన్నారు.

రాజ్యాంగాన్ని మార్పుచేయవలసిన అవసరం ఉందని వనుమన్ వ్యాఖ్యానించి వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రివర్గాలు ఎదిరించడానికి ప్రధానకారణం వీరు ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ వదుగిగ తడమేనని శ్రీ ముదలియార్ అన్నారు. ఇండియా ఒక పెడరేషన్ అని, రాష్ట్రాలకు కూడా కొన్ని అధికారాలు ఉంటాయనే విషయం వారు మరచిపోయారని ఆయన అన్నారు. ఎన్నికలలో వారు ఓడిపోవడానికి ఇదే ప్రధాన కారణమని ఆయన అన్నారు.

క్రీడాభిరామం

మెల్బోర్న్ టెస్ట్:

ఇండియా రెండవ ఇన్నింగ్స్: 3 వికెట్లకు 190 పరుగులు

ఆస్ట్రేలియా 529 పరుగులకు ఆలౌట్

మెల్బోర్న్, జనవరి 2—

భారత, ఆస్ట్రేలియా జట్టుమధ్య ఇక్కడ జరుగుతున్న రెండవ క్రికెటు టెస్టు పోటీ నేడు మూడవరోజున ఆట ముగిసే సరికి ఇండియాజట్టు రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది.

అంతకుముందు ఆస్ట్రేలియా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 529 పరుగులు సాధించింది.

విస్పష్టసాయంత్రం ఆట ముగిసే సరికి 52 అయిదు వికెట్లకు 329 పరుగులతో వున్న తమ స్కోరును ఆస్ట్రేలియా నేడు ఆట ప్రారంభమైన వెంటనే త్వరితగతిని పెంపొందించ గలిగింది.

జాన్సన్ మిక్కిలి ఉధృతంతో బ్యాటింగ్ చేశాడు.

జాన్సన్, డావెల్ జంట తమజట్టు తరపున 400 పరుగుల స్కోరు 391 నిమిషాలలో సాధించడంలో తోడ్పడ్డారు.

నేడు ఆట ప్రారంభమైన 85 నిమిషాలకు ఇండియా జట్టు కెప్టెన్ పటౌడీ కొత్త బంతిని తీసుకొన్నాడు.

ఇండియా జట్టులో చంద్రశేఖర్ చీల మండనొప్పి కారణంగా ఆటకుదించి పరిమితమవలసి వచ్చింది. అతని స్థానంలో 12 వ ఆటగాడు బేడీ పాల్గొంటున్నాడు.

ఆస్ట్రేలియా జట్టు భోజన విరామసమయం తర్వాత కొద్ది వేటికి (2) పరుగులు సాధించి ఆలౌటయింది

తర్వాత ఇండియాజట్టు తమ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి టీ విరామసమయానికి రెండు వికెట్లు కోల్పోయి 70 పరుగులు సాధించింది. ఇంజనీర్ 42 పరుగులు చేసి, సర్దేశాయ్ అయిదు పరుగులు చేసి అవుటయ్యాడు.

ఇంజనీర్ తన 42 పరుగుల స్కోరును నిమిషాలలో సాధించాడు.

ఆస్ట్రేలియా జట్టులో మొత్తం ముగ్గురు సెంచరీలు చేశారు. టామ్ వాడేకర్, వాలీ గ్రౌట్ ప్రారంభమైన వెంటనే త్వరితగతిని పెంపొందించారు.

నేడు ఆట ప్రారంభమైన 35 నిమిషాలకు ఇండియా జట్టు కెప్టెన్ పటౌడీ కొత్త బంతిని తీసుకొన్నాడు.

ఇండియా జట్టులో చంద్రశేఖర్ చీల మండనొప్పి కారణంగా ఆటకుదించి పరిమితమవలసి వచ్చింది. అతని స్థానంలో 12 వ ఆటగాడు బేడీ పాల్గొంటున్నాడు.

ఆస్ట్రేలియా జట్టు భోజన విరామసమయం తర్వాత కొద్ది వేటికి (2) పరుగులు సాధించి అవుటయింది

తర్వాత ఇండియాజట్టు తమ రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించి టీ విరామసమయానికి రెండు వికెట్లు కోల్పోయి 70 పరుగులు సాధించింది. ఇంజనీర్ 42 పరుగులు చేసి,

ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా తరపున శ్రీ ఎస్. రేకోయినా భూకంప బాధితులకు పంచిపెట్టే నిమిత్తం వస్త్రాలు మొదలైనవి గల వెయ్యి ప్యాకెట్లను బొంబాయిలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌కు బహూకరించారు.

"వలసీనం విషయంలో తొందరపాటు తగదు"

పి. ఎస్. పి. మహాసభలో రాజకీయ తీర్మానంపై చర్చలలో సభ్యుల సూచన

పరిడీనగర్ (కాన్పూర్), జనవరి 2—

ప్రజా సోషలిస్టు పార్టీ 9 వ జాతీయ మహాసభ దేశంలోని రాజకీయ పరిస్థితిపై తీర్మానాన్ని స్వల్పమైన మార్పులతో గత రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ఆమోదించింది.

మొత్తంమీద ఈ తీర్మానానికి 41 సవరణలు వచ్చాయి. వీటిలో 19 సవరణలను పశ్చిమ బెంగాల్‌కు చెందిన శ్రీ సుశీల్‌దాస్ ప్రవేశపెట్టారు ఆమోదించిన సవరణలలో శ్రీ సుశీల్‌దాస్ తెచ్చిన సవరణలు కూడా వున్నవి.

శ్రీ నాథ్‌పాయ్ సమాధానం చెప్పిన తర్వాత, మిగిలిన సవరణల నన్నింటిని ఉపసంహరించుకొనడం జరిగింది.

ఉత్తరప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ప్రభాస్ సింగ్ తీర్మానాన్ని సమర్థిస్తూ, దేశంలో ప్రజాస్వామ్యాన్ని, సోషలిజాన్ని పరిరక్షించగల పార్టీ పి. ఎస్. పి. అని అన్నారు.

వలసీనం సమస్యపై మాట్లాడుతూ, దానిని గురించి ఎంతవూర్డ ఎక్కువగా జరపకుండా త్వరపడి ఒట్టి ధర్మ గైకొనరాదని ఆయన చెప్పారు.

రాజకీయ నిర్ణయాలు అన్ని మహాసభలో వేగైకొనాలని శ్రీ వి. ఎన్. పండిట్ (బరేలీ) వివరించారు.

కమ్యూనిస్టుల పాత్రను విమర్శిస్తూ, ఆయన కమ్యూనిస్టు మితవాద, అతివాదుల మధ్య తేడా మామూలదని, ఇతియులవల్ల ప్రజాస్వామ్యవ్యవస్థకు ముప్పు ఏర్పడిందని తెలియజేశారు.

శ్రీ మున్నస్వామి (తమిళనాడు) తీర్మానాన్ని ప్రతిపాదించారు. అయితే దాని లక్ష్యాన్ని సమర్థించారు.

మతి ఎ. లిమయే (మహారాష్ట్ర) మాట్లాడుతూ, తమ పార్టీ అధికారంలో కి రాలేదని నిరుత్సాహపడరాదని, కార్మిక సంఘాలలోను, సహకార ఉద్యమాలలోను మహిళా సంఘాలలోను కృషిచేయాలని వివరించారు.

శ్రీ పంత్ మెహతా (గుజరాత్) తమ ప్రసంగంలో పశ్చిమ బెంగాల్‌లో అధికారం కోసం పార్టీ మార్చిన నలుగురు పి. ఎస్. పి. ఎం. ఎల్. ఎ. లను విమర్శించారు.

ఎస్. ఎస్. పి. తో సమైక్యం కావడానికి తగు కొత్త విధానాల పరిశీలనకు ఒక కమిటీని ఏర్పాటుచేయాలని శ్రీ గజానంద గడూరీ (మహారాష్ట్ర) అన్నారు.

జనసంఘం, స్వతంత్ర వంటి శక్తులు కూడా పోషరిస్తే మన పక్షం గల పార్టీలకు ముప్పుగా పరిణమించాయని పార్లమెంటు సభ్యుడు శ్రీ సమరీ గుహ (పశ్చిమ బెంగాల్) చెప్పారు.

పి. ఎస్. పి. పశ్చిమబెంగాల్‌లో యునైటెడ్ ఫ్రంటు నుంచి వెంటనే వైదొలగాలని శ్రీ నాథ్ కిందూ (పశ్చిమబెంగాల్) సూచించారు.

శ్రీ ద్వివేది విజ్ఞప్తి

కాంగ్రెసేతర ప్రభుత్వాలలో భాగస్వాములైన పార్టీల మహాసభను జాతీయస్థాయిలో ఏర్పాటుచేయాలని పి. ఎస్. పి. నాయకుడు శ్రీ ఎస్. ఎన్. ద్వివేది సూచించారు.

ప్రస్తుతం ఢిల్లీలో ఒక అస్పష్టత వున్న శ్రీ ద్వివేది పార్టీ జాతీయ మహాసభకు ఒక లేఖ ద్వారా ఈసూచన చేశారు. పి. ఎస్. పి. అన్ని మిశ్రమ ప్రభుత్వాల

అనుభవంగల సైనోగ్రాఫర్లు కావలెను
తక్షణమే వ్యక్తిగతంగా దరఖాస్తు చేయండి.
విజయసైంటిఫిక్ ఎక్విప్‌మెంట్స్
కాంగ్రెస్ ఆఫీసు రోడ్డు,
గవర్నరుపేట, విజయవాడ.2.

విపణివీధి

విజయవాడ, జనవరి 2—

కొప్పరికొయలు [1000]

విజయవాడలో	480-00
పాలకొల్లులో	460-00
అమలాపురంలో	430-00

మద్రాసు మార్కెట్ (ఓపెనింగ్)

మద్రాసు, జనవరి 2—

వేరుశనగ మూట	204.00
వేరుశనగ పిండి	87.00
వెరుశనగపప్పు	118.00
ముదవు మూట	800.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, జనవరి 2—

శ్రీ కె. జయప్రకాశ్‌రావు అండ్ కో వారి వద్ద వేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. బోస్ : నెం. (43989)

[ధరలు 100 కె. జి. లకు]

పసుపు	190-00	254.00
కందులు	145-00	155.00
ఎర్ర కందులు (ఉస్నవి)	135.00	142-00
పెసలు	120-00	130-00
మినుములు	135-00	140.00
శనగలు	178-00	180-00
ఉలవలు	61-00	62-00
పల్లం	135.00	155-00
పత్తి	66.00	69-00
మిర్చి	150-00	200.00
చింతపండు	350-00	500.00
ఉల్లిగడ్డలు	18.00	25-00

నిర్యాణం

శ్రీ పుడుముల వెంకట సుబ్బారెడ్డి
(కొత్తరెడ్డిపాలెం, వినాలి తాలూకా)
30-12-67 న మమ్ము దిగులు సెగలతో ఎరచేసి ఇహలోకము నుండి నిర్గమించిరి.
13-1-68 న పెద్దకర్మ.
కుటుంబ సభ్యులు.

60 యేండ్లకు పైగా
ప్రఖ్యాత ఔషధము
జమ్మివారి లివర్‌క్యూర్
పిత్తల యొక్క లివర్ మరియు, స్ప్లీహ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.

బ్రాంచీలు:
బెంగళూరు-2; కుంభకోణం;
తిరుచిరాపల్లి-2; హైదరాబాద్-20
N/RNTE

జమ్మివారి "మిల్క్ ఆఫ్ మెగ్నీషియా"
ఆమ్లహారిణి, మిత విరేచనకారి
"హూకో" కోరింత దగ్గు నివారిణి
"న్యూట్రైటోన్" అకలి పుట్టించు, దీర్ఘకాలికపు టానిక్‌లనువాడండి.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Maria Venkateswara Rao

తెలంగాణాలో మోటారు బండ్లపై పన్ను హెచ్చింపు

ముఖ్యమంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జనవరి 2— తెలంగాణా మోటారు యజమానులు పన్నుల నుంచి పన్ను రేటును మరి తగ్గించడానికి ప్రభుత్వం సిద్ధపడాలని ఆందోళన ఎలిబుచ్చారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించి మోటారు బండ్లపై హెచ్చించిన పన్ను రేటును ఉపసంహరించుకోవాలని ముఖ్యమంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ మోటారుబండ్ల యజమానుల సంఘంకూడా తమ కార్యాచరణ సంఘం ద్వారా ఈ సమస్యపై ఆందోళనపరిచింపగలమని హెచ్చరించింది.

కేరళ ఆరోగ్య మంత్రి వి వెలియుగన్ జనవరి ఒకటవతేదీన మాట్లాడుతూ, కొచిన్ ప్రాంతం నీటి సరఫరా ప్రణాళిక పథకాన్ని యిప్పటికోట్ల వ్యయంతో అమలుపరచే నిమిత్తం ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు తెలియజేశారు.

బహుమతి ప్రదానం

శ్రీ ఎన్.జి